



# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



రిపోర్టర్లు కావలెను...

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 01 సంచిక : 228 వెల : 4 పేజిలు : 08 బుధవారం 21 - 01 - 2026


# జ్యూరిక్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

- ఘనస్వాగతం పలికిన ప్రవాస తెలంగాణవాసులు
- ప్రపంచ ఆర్థిక సదస్సుకు పయనమైన సీఎం రేవంత్ రెడ్డి
- దావోస్‌లో నాలుగు రోజుల పాటు సమావేశాల్లో పాల్గొననున్న సీఎం
- తెలంగాణ రైజింగ్-2047 రోడ్ మ్యాప్ ఆధారంగా చర్చలు
- తెలంగాణను ఏఐ రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చరిత్రాత్మక అడుగు



**తొలివార్త, హైదరాబాద్, జనవరి 20 :** ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. నేడు సీఎం రేవంత్‌రెడ్డి బృందం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో సీఎంకు ప్రవాస తెలంగాణ వాసులు ఘన స్వాగతం పలికారు. జ్యూరిక్ నుంచి రేవంత్ బృందం దావోస్‌కు వెళ్లను ంది. అక్కడ నాలుగు రోజుల పాటు సమావేశాల్లో పోల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం చర్చలు జరపనున్నారు. తెలంగాణ రైజింగ్ 2047 రోడ్ మ్యాప్‌తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను ముఖ్యమంత్రి వారికి వరించనున్నారు.

- మిగతా 2 లో

## మంత్రుల బాగోతం నుంచి దృష్టి మళ్లించేందుకే నాపై సిట్ విచారణ



- మాజీమంత్రి హరీశ్‌రావు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును విచారించిన సిట్ అధికారులు
- జూబ్లీహిల్స్ పీఎస్‌లో దాదాపు 7 గంటలపాటు హరీశ్‌రావు విచారణ
- హరీశ్‌రావును ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు ఎస్పీ నారాయణరెడ్డి, ఏసీపీ వెంకటగిరి
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తనకేం సంబంధమని ప్రశ్న
- అప్పుడు నేను హోంమంత్రిగా పని చేశానా అని నిలదీత

**తొలివార్త, హైదరాబాద్, జనవరి 20 :** సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయట పెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు తెరలేపారని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఆయన బావమరిది కలిసి వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిరాధార ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తక్షణమే బొగ్గు స్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ అంశంపై అన్ని ఆధారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి నిజాయితీపరుడైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని

- మిగతా 2 లో



2 లో

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు

- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు
- వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు
- వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు
- వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

## నోబెల్ రాకపోతే నాకేంటి? ఇకపై 'శాంతి' గురించి ఆలోచించను

- నార్వే ప్రధానికి ట్రంప్ హెచ్చరిక
- తనకు నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి
- నోబెల్ కమిటీ స్వతంత్రమైనదన్న నార్వే ప్రధాని
- విజేతల ఎంపికలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టీకరణ
- నోబెల్ రానందున ఇకపై శాంతి గురించి కాకుండా అమెరికా ప్రయోజనాలే చూస్తానన్న ట్రంప్
- గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవడం ఖాయమన్న అమెరికా అధ్యక్షుడు



**తొలివార్త, ఢిల్లీ, జనవరి 20 :** తనకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడానికి నార్వే ప్రభుత్వమే కారణమని భావి స్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..నార్వే ప్రధాని జోనస్ గార్ స్టోర్‌కు ఘాటైన సందేశం పంపారు.

- మిగతా 2 లో

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



**తొలివార్త, ఢిల్లీ, జనవరి 20 :** బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు.మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాల యంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్ర మానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని

- మిగతా 2 లో



2 లో

## డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావును సస్పెండ్ చేసిన కర్ణాటక ప్రభుత్వం

- కార్యాలయంలో మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వీడియోల వైరల్
- ఇవి మార్ఫింగ్ చేసిన వీడియోలని ఆరోపణలను ఖండించిన అధికారి
- ఘటనపై విచారణకు ఆదేశించిన సీఎం సిద్ధరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ ఆరోపణలు ఎదుర్కొన్న రామచంద్రరావు

## ధాన్యం రైతులకు ఏపీ సర్కార్ మరో గుడ్ న్యూస్

- ఇకపై ఉదయం ధాన్యం కొనుగోలు చేస్తే అదే రోజు సాయంత్రానికే నగదు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నామన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని వెల్లడి
- యంత్రాంగం రాబోయే రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలన్న మంత్రి నాదెండ్ల మనోహర్



**తొలివార్త, అమరావతి, జనవరి 20 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం రైతులకు మరో శుభవార్తను అందించింది. ఇకపై ధాన్యం కొనుగోలు చేసిన రోజే సాయంత్రానికి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు

- మిగతా 2 లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు
- రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు






**యాదాద్రి భువనగిరి, జనవరి 20 (తొలి వార్త) జిల్లా ప్రతినిధి :** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు.అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా

- మిగతా 4 లో

## ఏపీలో నేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విడుదల

- తొలి విడత త్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేశామన్న మంత్రి సవిత
- 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేసినట్లు వెల్లడి
- మొత్తం 5,726 మంది నేతన్నలకు లబ్ది చేకూరనుందన్న మంత్రి సవిత



**తొలివార్త, అమరావతి, జనవరి 20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్తను అందించింది. నేతన్నలకు సంబంధించిన త్రిఫ్ట్ ఫండ్ నిధు లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ మంత్రి సవిత మీడియాకు తెలియజేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లను జమ చేశామని తెలిపారు. ఈ నిధుల ద్వారా మొత్తం 5,726 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగకు ముందే ఆప్కోకు సంబంధించిన

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్ ప్రమాదకర పోకడ

వారానికో, పదిరోజులకో తన విధ్వంసక ప్రకటనలతో ప్రపంచాన్ని హడలెత్తించటం అలవాటు చేసుకున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... ఇప్పుడు దాన్ని నిత్యకృత్యంగా మార్చుకున్నట్టు కనబడుతోంది. డెన్మార్క్‌లో భాగమైన కీలకదీవి గ్రీన్‌ల్యాండ్ దురాక్రమణకు సమాయత్తమవుతూ, అందుకు అభ్యంతరం చెప్పిన యూరోపియన్ యూనియన్(ఈయూ) దేశాలపై వచ్చే నెల 1 నుంచి పదిశాతం సుంకాలు విధిస్తానని బెదిరించి కయ్యానికి కాలుదువ్వారు. మరోపక్క గాజా పునర్నిర్మాణం కోసమంటూ తన ఆధ్వర్యంలో 'శాంతిమండలి'ని ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు.ఆ మండలిలో 'ఖరీదైన' సభ్యత్వాన్ని ఇస్తానని భారత్‌తో సహా 60 ప్రపంచ దేశాలకు వర్తమానం పంపారు. ఎనిమిది దశాబ్దాల క్రితం హిట్లర్ రూపంలో తలెత్తి ప్రపంచాన్ని చాప చుట్టేయాలని చూసిన నియంతను వదుల్చుకోవటానికి ఎంత మారణహోమం చవి చూడాల్సి వచ్చిందో, ఎన్ని కోట్లమంది బలిదానాలు చేయాల్సి వచ్చిందో తెలిసి కూడా ఏడాదిగా బుజ్జగింపు ధోరణితో పొద్దుపుచ్చిన దేశాలకూ, ఐక్యరాజ్యసమితికీ తాజా పరిణామాలు ఒక పెద్ద షాక్. తాను ఆశించినట్టు నోబెల్ శాంతి బహుమతి దక్కలేదు గనుక ఇక శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం ట్రంప్‌కు లేదట. అమెరికాకు ఏది ప్రయోజనకరమో అదే చేస్తారట!గాజాపై ఏర్పాటు చేయదల్చుకున్న శాంతి బోర్డుకు తలాతోకా లేదు. అది గాజాకే పరిమితమై ఉండదట. భవిష్యత్తులో వేరే దేశాల వివాదాల్లో తలదూరుస్తుందట! బోర్డుకు ట్రంప్ జీవితకాల అధ్యక్షుడు. అందులో 'రా రమ్మ'ని పిలిచిన దేశానికి మూడేళ్లపాటు సభ్యత్వం ఇస్తారు. శాశ్వత సభ్యత్వానికైతే వందకోట్ల డాలర్లు చెల్లించాలి. గాజాలో అంతంతమాత్రంగా అందుతున్న సాయాన్ని కూడా ఆపటానికీ, అక్కడ ఉంటున్నవారి కడుపుమాడ్చి వెళ్లగొట్టడానికీ, నరమేధం ఆనవాళ్లు చెరిపేయటానికీ తోడ్పడటమే ఈ బోర్డు ఏర్పాటు ఆంతర్యం. నిజానికి ఈ బోర్డు ఆలోచన భద్రతామండలిది. 2027 చివరి వరకూ ఈ బోర్డు గాజా ఘర్షణలపై దృష్టి సారిస్తుందని ద్రతామండలి మొన్న నవంబర్‌లో ప్రకటించింది.గాజాలో రెండేళ్లపాటు మారణహోమం సాగించిన ఇజ్రాయెల్‌నూ, దానికి ప్రత్యక్షంగా సహకరించిన అమెరికానూ పల్లెత్తు మాట అనని మండలి... దొంగ చేతికి తాళం చెవులు అప్పగించినట్టు గాజాను ఉద్ధరించటానికి పూనుకోవాలని అగ్ర రాజ్యాలను కోరుతూ తీర్మానించింది. ఇంతకూ ట్రంప్ బోర్డూ, ఐక్యరాజ్యసమితి బోర్డూ వేర్వేరా... ఒకటేనా అనేది ఎవరికీ తెలియదు. దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేకపోవటం వల్ల కావొచ్చు... సమితి కూడా అస్పష్టంగా మాట్లాడుతోంది.సభ్యదేశాలు ఎవరికి నచ్చిన గ్రూప్‌లో వారు చేరొచ్చ'ని సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ చేతులు దులుపుకొన్నారు. అమెరికా అధ్యక్ష పదవే ఇంకో మూడేళ్ల ముచ్చట కాగా,శాంతి బోర్డుకు యావజ్జీవ అధ్యక్షుడెలా కాగలరో అనూహ్యం. ఒక దేశంగా ఇందులో అమెరికా ప్రమేయం కూడా ఉండదా? ఇది ట్రంప్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీయా? ఏమైనా కావొచ్చు. అమెరికా సుంకాలతో బెదిరించినా... ఏ సార్వభౌమాధికార దేశమైనా ఇందులో భాగస్వామ్యానికి అంగీకరించగలదా?బలహీనంగా కనబడే దేశాలను కించపరచటం, పాదాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నించడం ట్రంప్ నైజం. అమెరికా స్వప్రయోజనాల కోసం నాటో తీసుకొస్తే, భద్రతకు పూచీపడుతుందని నమ్మి అందులో చేరిన ఈ దేశాలు ఇప్పుడు అమెరికాయే దండ యాత్రకు పూనుకోవటాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి. డెన్మార్క్‌లో స్వయంప్రతిపత్తి గల గ్రీన్‌ల్యాండ్ పేరుకు ప్రపంచంలోనే పెద్ద దీవి. జనాభా 60,000 మించదు. వివాదం ఎందుకని అప్పగిస్తే అమెరికా హిరణ్యాక్షుడు శాంతిస్తాడన్న నమ్మకం లేదు.అలాంటి హిరణ్యాక్షులు ఇంకా ఇద్దరున్నారు. చైనా తైవాన్‌నూ, రష్యా ఉక్రెయిన్‌నూ కబళించే యత్నం చేస్తాయి. ఇలా కండబలంతో ఎవరికి వారు చెలరేగితే ఈ ప్రపంచం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. కనుక ఇన్నాళ్ల బుజ్జగింపులకూ స్వస్తిచెప్పి యూరప్ దేశాలు ఇకనైనా దృఢంగా నిలబడాలి. 75 ఏళ్ల చరిత్రలో ఎందుకూ కొరగాని 'నాటో' ఉన్నా ఊడినా ఒకటేనన్న తెలివి తెచ్చుకుని, ప్రతీకార సుంకాలతో జవాబీయాలి. గాజా శాంతిబోర్డు పైనా ఛీత్కారాలు వెల్లువెత్తాలి. అప్పుడు మాత్రమే ట్రంప్ దారికొస్తారు.

## ధాన్యం రైతులకు ఏపీ సర్కార్ మరో గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి** – చర్యలు తీసుకుంటున్నామని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాల శాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో మంత్రి నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన వివరించారు.ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించిందని తెలిపారు. ఈ మొత్తంలో ఇప్పటికే రూ.9,800 కోట్లను 24 గంటల వ్యవధిలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నామని మంత్రి తెలిపారు. తేమ శాతం, జీపీఎస్, రవాణా వంటి సమస్యలను సమర్థవంతంగా అధిగమించామని పేర్కొన్నారు.రాబోయే రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని, రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే, గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావుతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో నేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విడుదల



**మొదటిపేజీ తరువాయి** – రూ.5 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని మంత్రి సవిత గుర్తు చేశారు. అదే విధంగా డిసెంబర్ నెలలో రూ.2.42 కోట్ల బకాయిలను కూడా ఆప్కో ద్వారా చెల్లించినట్లు తెలిపారు. ఈ రెండు నెలల వ్యవధిలోనే రూ.9 కోట్లకు పైగా నిధులను నేతన్నలకు అందించామని వివరించారు.చేనేత రంగ అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే



**మొదటిపేజీ తరువాయి** – సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు.అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# దావోస్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ

**మొదటిపేజీ తరువాయి** –

పాలసీలు రూపొందిస్తానని వెల్లడించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుందని సంపద సృష్టి జరుగుతుందని వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని స్పష్టం చేసారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు.ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది: ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలని వెల్లడించారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారనున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలి, ఏపీకి రావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రోత్సహిస్తుందని తెలిపారు.వచ్చే 3-4 ఏళ్లలో ప్రకృతి సేద్యం లక్ష్యంగా: గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు.ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు.నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా: ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబు లు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు.యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి పనిచేసేందుకు యూఏఈ అంగీకారం తెలిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు సహా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామని మార్రీ తెలిపారు.ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి సీఎం చంద్రబాబు వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్లో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు.

## డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావును సస్పెండ్ చేసిన కర్ణాటక ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి** – తన కార్యాలయంలోనే పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి, డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీపీ డాక్టర్ కె. రామచంద్రరావును కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు సిబ్బంది, పరిపాలన సంస్కరణల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రవర్తన ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని, ప్రభుత్వ ఉద్యోగికి తగనిదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా మెలుగుతున్న వీడియోలు ఇటీవల సోషల్ మీడియాలో, పలు న్యూస్ ఛానళ్లలో విస్తృతంగా ప్రసారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది."ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన ప్రవర్తన అఖిల భారత సర్వీసుల (ప్రవర్తనా) నిబంధనలు-1968లోని రూల్ 3ను ఉల్లంఘించడమేనని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాం. అందుకే విచారణ పూర్తయ్యే వరకు ఆయన్ను తక్షణమే సస్పెన్షన్‌లో ఉంచుతున్నాం" అని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. సస్పెన్షన్ కాలంలో ఆయనకు నిబంధనల ప్రకారం జీవనభృతి చెల్లిస్తామని, ప్రభుత్వ అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది.వైరల్ అయిన వీడియో క్లిప్పులలో రామచంద్రరావు తన అధికారిక ఛాంబర్‌లో యూనిఫాంలో ఉండగా మహిళను ముద్దుపెట్టుకోవడం కనిపించింది. మరో వీడియోలో సూట్‌లో ఉండగా, జాతీయ జెండా, పోలీస్ శాఖ చిహ్నం ముందు అదే తరహా ప్రవర్తన కనబరిచారు. ఈ వివాదంపై రామచంద్రరావు స్పందిస్తూ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. అవన్నీ మార్ఫింగ్ చేసిన వీడియోలని, అలాంటి సంఘటన ఏదీ జరగలేదని తెలిపారు. ఈ విషయంపై తన న్యాయవాదితో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటానని చెప్పారు. వివరణ ఇచ్చేందుకు ఆయన హోంమంత్రి జి. పరమేశ్వర కార్యాలయానికి వెళ్లగా, ఆయన్ను కలిసేందుకు మంత్రి నిరాకరించినట్లు సమాచారం. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సిద్దరామయ్య హోం శాఖ నుంచి నివేదిక కోరారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, విచారణ జరిపి అవసరమైతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రామచంద్రరావు వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతేడాది మార్చిలో ఆయన సవతి కుమార్తె, నటి రాన్యా రావు పేరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో వినిపించింది. తన తండ్రి పేరు, హోదాను అడ్డం పెట్టుకుని ఆమె భద్రతా తనిఖీల నుంచి తప్పించుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు నేపథ్యంలో అప్పట్లో ప్రభుత్వం రామచంద్రరావును నిర్బంధ సెలవుపై పంపింది. ఇటీవలే ఆయన తిరిగి విధుల్లో చేరగా, ఇప్పుడు ఈ కొత్త వివాదం తెరపైకి వచ్చింది.



## జ్యూరిక్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణను ఏఐ రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చరిత్రాత్మక అడుగు వేయనుంది. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (టీఏఐహెచ్)ను నేడు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభించనుంది. ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో భాగంగా దావోస్‌లోని మౌంటెన్ ప్లాజాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టీఏఐహెచ్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరు కానున్నారు.ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగించడం, ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా టీఏఐహెచ్ తొలి ప్రపంచ ఏఐ ప్రయోగ వేదికగా



పనిచేస్తుంది. దావోస్‌లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, నూతన ఆవిష్కరణలు, ప్రతిభల మేలుకలయికగా ఉన్న తెలంగాణలో ఏఐ భవిష్యత్‌ను నిర్మిచడానికి ప్రపంచ దేశాలను ఆహ్వానిస్తున్నామని రేవంత్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు.దావోస్‌లో ఈ నెల 20 నుంచి 23 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు హాజరయ్యేందుకు ఆయన సోమవారం ఉదయం మేడారం నుంచి నేరుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులతో కలిసి దావోస్‌కు పయనమయ్యారు.

## మంత్రుల బాగోతం నుంచి దృష్టి మళ్లించేందుకే నాపై సిట్ విచారణ

**మొదటిపేజీ తరువాయి** – హరీశ్‌రావు అన్నారు. విచారణకు ముందుకు రాకుంటే సీఎం బావమరిది స్కామ్ నిజమేనని అనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మంత్రుల మధ్య వాటాల పంపకం రోడ్డు మీదకు రావడంతో అందరి దృష్టి మళ్లించేందుకే తనపై సిట్ విచారణ జరుపుతోందని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాలను గౌరవిస్తా, ఎన్నిసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానని స్పష్టం చేశారు. సీఎం బావమరిది స్కామ్ బయటపెట్టినందుకే నాకు నోటీసులు వచ్చిన కారణంగా వాటిని గౌరవంగా భావిస్తానన్నారు. ఏదో ఒక కేసులో తనను ఇరికించాలని సీఎం ప్రయత్నిస్తున్నారన్న హరీశ్‌రావు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి అనేక కేసులు పెట్టించారని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుంభకోణాల నిలయంగా మారిందని, గ్యారంటీలను గాలికొదిలి దండుపాళ్యం ముఠాలా దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు స్కామ్‌లపై ఎక్కడైనా చర్చకు తాను సిద్ధమని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.రేవంత్‌రెడ్డిని అస్సలు విడిచిపెట్టమని, మరింత గట్టిగా పోరాడుతామని హరీశ్‌రావు తెలిపారు. ఇవాళ జరిగిన విచారణపై ప్రభుత్వం లీక్‌లు ఇచ్చే అవకాశం ఉందని, ధైర్యం ఉంటే తన విచారణ వీడియో మొత్తం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చే నోటీసులు మీ పతనాన్ని వేగవంతం చేస్తాయని దుయ్యబట్టారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సిట్ విచారణ హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం 11:00 గంటలకు మొదలైన విచారణ సుమారు 7 గంటల పాటు కొనసాగింది. ఉదయం హరీశ్‌రావు వెంట న్యాయవాదులను పీఎస్ లోపలికి పోలీసులు అనుమతించలేదు. జూబ్లీహిల్స్ పీఎస్‌లో హరీశ్‌రావును సిట్ అధికారులు ఏసీపీ వెంకటగిరి, ఎస్పీ రవీందర్ రెడ్డి విచారణ చేశారు. పోలీస్‌స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించి శాంతిభద్రతలను అదుపులో ఉంచారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆయనకు సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్ సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు.దాదాపు రెండు సంవత్సరాలుగా జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్ చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో 2024 సంవత్సరం మార్చిలో కేసు నమోదైంది. అనంతరం జరిగిన




పరిణామాల్లో ట్యాపింగ్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ ఓఎస్డీగా పని చేసిన ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోవడంతో దర్యాప్తునకు ఆటంకం ఏర్పడింది. మిగతా నిందితులను అరెస్ట్ చేసినప్పటికీ ప్రభాకర్ రావు అందుబాటులో లేకపోవడంతో చాలా కాలం పాటు దర్యాప్తు నిలిచిపోయింది. గత సంవత్సరం జూన్‌లో ప్రభాకర్ రావు హైదరాబాద్ రావడంతో దర్యాప్తు ఊపందుకుంది.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల విషయంలో వాహనదా రులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్‌ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్‌లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్‌లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## నోబెల్ రాకపోతే నాకేంటి? ఇకపై 'శాంతి' గురించి ఆలోచించను



**మొదటిపేజీ తరువాయి** – "నేను ఎనిమిదికి పైగా యుద్ధాలను ఆపాను.. అయినా మీ దేశం నాకు నోబెల్ ఇవ్వకూడదని నిర్ణయించుకుంది. కాబట్టి ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన బాధ్యత నాపై లేదు. నా దృష్టి అంతా అమెరికా ప్రయోజనాలపైనే ఉంటుంది" అని ట్రంప్ ఆ మెసేజ్‌లో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై నార్వే ప్రధాని జోనస్ గార్ స్టోర్ హుందాగా స్పందించారు. నోబెల్ బహుమతుల ఎంపిక పూర్తిగా స్వతంత్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని, ఇందులో ప్రభుత్వం జోక్యం ఉండదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని తాను గతంలోనే ట్రంప్‌కు వివరించానని ఆయన తెలిపారు.గ్రీన్‌లాండ్ దీవిని అమెరికా వశం చేసుకోవాలన్న ట్రంప్ పట్టుదలే ఈ వివాదానికి ప్రధాన కారణం. గ్రీన్‌లాండ్‌ను తమకు అప్పగించేలా డెన్మార్క్‌పై ఒత్తిడి తేవాలని నార్వే, ఫిన్లాండ్ వంటి దేశాలను ట్రంప్ కోరుతున్నారు. ఇందుకు నిరాకరిస్తున్న దేశాలపై ఫిబ్రవరి నుంచి 10 శాతం అదనపు టారిఫ్లు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రపంచ భద్రత దృష్ట్యా గ్రీన్‌లాండ్ అమెరికా నియంత్రణలో ఉండాలని, రష్యా-చైనాల నుంచి దాన్ని రక్షించే శక్తి డెన్మార్క్‌కు లేదని ట్రంప్ వాదిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం నాటో (సీూబూ) దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తోంది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి



**వలిగొండ జనవరి20 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలెందర్ రెడ్డి ఏపీఓ పరశురాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి దుప్పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణంలో తప్పనిసరిగా నాణ్యమైన సామగ్రి ఉపయోగించాలని, వారానికొకసారి పురోగతి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల ప్రకారం తక్కువ ధరకి ఇస్క మరియు ఇతర సామగ్రి ఏమాత్రం నాణ్యత తగ్గకుండా ఉండాలని తెలిపారు మరియు మేస్త్రీ నిర్మాణ ఖర్చులు చెల్లించాలని లబ్ధిదారులకు తెలియజేయడమైనది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఏవైనా అక్రమాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు మరియు వాటి పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతను కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అలాగే హరిత హారం కార్యక్రమం గురించి మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు వృక్షారోపణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తదుపరి చిత్తాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, హాజరు వివరాలను పరిశీలించడంతో పాటు, నిల్వ గదుల్లో ఉంచిన సరుకుల నాణ్యత మరియు స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారం నాణ్యత, రోజువారీగా అందిస్తున్న వంటకాల వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా 2026లో నిర్వహించనున్న రెండో ఎడిషన్ ముఖ్యమంత్రి కప్ కార్యక్రమాన్ని గుర్తు చేస్తూ, విద్యార్థులు ఈ పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తీసుకురావాలని ప్రోత్సహించారు.

# కలెక్టర్ కార్యాలయంలో తొలి వార్త క్యాలెండర్ జిల్లా మహిళ,శిశు, సంక్షేమ శాఖ అధికారిని,చేతుల మీదుగా ఆవిష్కరణ





**భద్రాద్రి జిల్లా జనవరి,20 (తొలి వార్త) :** కలెక్టర్ కార్యాయంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల, సంక్షేమ శాఖ అధికారిని లెనినా స్వర్ణలత ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన తొలి వార్త దినపత్రిక తెలంగాణ రాష్ట్ర బ్యూరో మీసాల ఉదయభాస్కర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో గడకారి రామకృష్ణ బూర్గంపాడు మండల రిపోర్టర్ కారం నరసింహారావు, అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం, జిల్లా మహిళ శిశు దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని, లేనినా స్వర్ణలత, చేతుల మీదుగా తొలి వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని, లెనినా స్వర్ణలత మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో సేవలో జర్నలిస్టులది మీడియా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులది మీడియా ప్రతినిధుల పాత్ర చాలా అభినందనీయమని వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి ముందుండి తీసుకురావడంలో తొలి వార్త దినపత్రిక కృషి ఎంతో అభినందనీయమని నిజాలని వెలికితీయ డంలో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న తొలి వార్త దినపత్రిక విలేకరులను అభినందిస్తున్నానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం శాఖ అధికారి ఈవో ఎస్ కే హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ ల యువకుడి బలి

## అప్పులు తాళలేక పవన్ కుమార్ ఆత్మహత్య



**చౌటుప్పల్,జనవరి20 (తొలివార్త) :** ఆన్లైన్ బెట్టింగ్ ల వలన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన బాలగోని శ్రీనివాసు కు ఇద్దరు కుమారుల సంతానం,పెద్ద కొడుకు బాలగోని పవన్ కుమార్(27)రెండవ కుమారుడు బాలగోని సాయి కుమార్(18)లు కాగా వారి ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ లో గోమాత పశువుల దాణ దుకాణాన్ని పెద్ద కుమారుడు పవన్ కుమార్ నిర్వహిస్తున్నాడు. దుకాణం వద్దకు పవన్ కుమార్ తల్లి బాలగోని స్వప్న వెళ్లగా,మొదటి అంతస్తులో పవన్ కుమార్ ఒక్కడే ఉన్నాడు.బాలగోని శ్రీనివాస్ మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో భోజనం చేయడానికి ఇంటికి వచ్చి తలుపులు కొట్టగా లోపల ఉన్న పవన్ కుమార్ ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో ఇంటి పక్కన ఉంటున్న ఎట్టగోని జంగయ్య సహాయంతో తలుపులు గట్టిగా గొట్టగా తలుపులు తెరుచుకున్నాయి.ఇంటి హాల్ నందు ఉన్న ఫ్యాన్ కు బెడ్ షీట్ తో పవన్ కుమార్ ఉరి పెట్టుకొని వేలాడుతూ కనిపించాడు. పవన్ కుమార్ గతంలో నా కొడుకు ఆన్లైన్లో బెట్టింగ్ పెట్టి అప్పులు చేయగా,అప్పులు అతని తల్లిదండ్రులకు తెలిసి అప్పులు కట్టి మరొకసారి ఆన్లైన్లో బెట్టింగ్లు పెట్టవద్దని చెప్పారాని,మరల ఆన్లైన్ లో పవన్ కుమార్ బెట్టింగ్ పెట్టి అప్పులు చేసి ఉంటాడు.ఈ విషయం తల్లిదండ్రులకు తెలిస్తే తిడతారని మానసిక ఆందోళన గురై ఆత్మహత్య చేసుకున్నాడు.వారి కుమారుని మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుని తండ్రి బాలగోని శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సంఘటనపై ఎస్సై కే.యాదగిరి గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వానికి జర్నలిస్టు సంఘాలు,సోషల్ మీడియా ఫోరం

## భూ భారతిని పటిష్టంగా అమలు చేయాలి

## కలెక్టర్,సిసిఎల్ఎ లకు ఉన్న అధికారాలను తహసిల్దార్లకు బదిలీ చేయాలి.

## భూ సమస్యల పై పనిచేస్తున్న నాయకులు, మేధావులు.



**చౌటుప్పల్,జనవరి20 (తొలివార్త) :** భూ భారతి చట్టంలో అన్ని అధికారాలు కలెక్టర్ ఇవ్వడం వల్ల రైతులకి వేగంగా సమస్యలు పరిష్కారం కావడం లేదు.కావున ప్రభుత్వం తాహసిల్దార్, ఆర్డిఓ లకు ఎక్కువ అధికారాలు ఇస్తే భూ సమస్యలు ఉన్న రైతులు తాహసిల్దార్, ఆర్డిఓ లను కలిసి త్వరగా భూ సమస్యలు పరిష్కారం చేసుకుంటారు. చట్టంలో మార్పులు చేసి కలెక్టర్, సీసీఎల్ఏ లకున్న అధికారులని తాహసిల్దార్ ఆర్డిఓ లకు బదిలీ చేసినట్లయితే తద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుందని మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో భూ సమస్యల మీద భూ సమస్యలపై పనిచేస్తున్న నాయకులు,మేధావుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకులని, కార్యకర్తలని సోషల్ మీడియా ఫోరం జర్నలిస్టు సంఘాలు ఆహ్వానించాయి.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం,భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కరుణాకర్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి,మన్నె నరసింహారెడ్డి, మల్లెపల్లి ప్రముఖ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి, అడ్వకేట్స్ సాదిక్, రాజ్ కుమార్ రెడ్డి, మాజీ తాహసిల్దార్ చంద్ర సేనా రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రాంగోపాల్, మాజీ తాహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొని ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.భూ భారతి ద్వారా మరింత రైతులకు మేలు జరిగే విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వానికి సూచించారు.

# సురక్షితంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రతే ప్రధాన లక్ష్యం

## నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ








**నాగోల్; ప్రతినిధి, జనవరి, 20 (తొలి వార్త) :** రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ, మానసిక ఆందోళనలకు దూరంగా ఏకాగ్రతతో వాహనాలు నడిపినప్పుడే ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాన్ని చేరగలుగుతారని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ అన్నారు.ఈ నెల 1వ తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ, నాగోల్ రవాణా శాఖ అధికారి అభిలాష్, వైద్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, గతంలో ప్రజలు వివిధ వ్యాధుల వల్ల మృతి చెందేవారని, అయితే ప్రస్తుతం అత్యధికంగా రోడ్డు ప్రమాదాలే ప్రాణాలు తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ పెద్దలు, యువత, విద్యార్థులు మరణించడంతో ఎన్నో కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోతున్నాయని అన్నారు.ప్రధానంగా వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. క్షణిక నిర్లక్ష్యం జీవితకాల విషాదంగా మారుతుందని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.ఇటీవల చోటుచేసుకున్న పలు ప్రమాదాలకు డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడటమే కారణమని వివరించారు. తమ కుటుంబాల్లోనూ ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా పిల్లలు, బంధువులు, స్నేహితులకు రోడ్డు భద్రత నియమాలు తెలియజేసి అవగాహన కల్పించాలని సీఐ ప్రజలకు పిలుపునిచ్చారు.బండ్లగూడ టీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ, తమ సంస్థలో డ్రైవర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తూ భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# బహుళ ప్రమాదాల విపత్తులపై మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

## ఎన్.డి.ఏం.ఏ అధికారి





**రంగారెడ్డి జిల్లా 20 జనవరి (తొలివార్త) :** బహుళ ప్రమాదాల విపత్తు నిర్వహణ సంబంధిత మాక్ డ్రిల్ ఈనెల 21న జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బహుళ విపత్తుల దృశ్యం ఆధారంగా మాక్ డ్రిల్ సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సమన్వయం, సమాచార వ్యవస్థ, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మాక్ డ్రిల్ నిర్వహణకు నిర్ణీత ప్రణాళిక, ఆయా శాఖల బాధ్యతలు, విమానయానేతర రంగంలో విపత్తు నిర్వహణకు సంబంధించిన మాక్ డ్రిల్ ఈ నెల 21 బుధవారం నాడు శంషాబాద్ లోని ఎయిర్ పోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు.బహుళ ప్రమాదాల విపత్తులు, వరదలు, ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలి, ఆస్తి, ప్రాణనష్టం నివారించేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కలుగుతుందని, విపత్తులను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధత ఏ మేరకు కలిగి ఉన్నామనేది అవగతం అవుతుందని అన్నారు. మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని ఎన్.డి.ఏం.ఏ అధికారులు సూచించారు.ఇది కేవలం మాక్స్ ఎక్సైజ్ మాత్రమే అని, దీని ద్వారా ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా, ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ మాక్ ఎక్సైజ్ ను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి వదంతులను ప్రచారం చేయొద్దని కోరారు.

# భద్రాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తొలి వార్త దినపత్రిక క్యాలెండర్ డి పి ఆర్ ఓ చేతుల మీదుగా ఆవిష్కరణ



**భద్రాద్రి జిల్లా జనవరి,20 (తొలి వార్త) :** కలెక్టర్ కార్యాయంలో జిల్లా డి పి ఆర్ ఓ,అధికారి ఆగ్జర్ హుస్సేన్, ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తొలి వార్త దినపత్రిక తెలంగాణ రాష్ట్ర బ్యూరో మీసాల ఉదయభాస్కర్ భద్రాద్రి జిల్లా బ్యూరో గడకారి రామకృష్ణ బూర్గంపాడు మండల రిపోర్టర్ కారం నరసింహారావు, ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా. డి పిఆర్ ఓ, ఆఘ్జర్ హుస్సేన్, చేతుల మీదుగా తొలి వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా. డి పిఆర్ ఓ, అధికారి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది మీడియా ప్రతినిధుల పాత్ర చాలా కీలకమని వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. సమాజంలో ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో తొలి వార్త దినపత్రిక కృషి అభినందనీయమని నిజాలని వెలికితీయడంలో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న తొలి వార్త విలేకరులను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా. డి పిఆర్ ఓ కార్యాలయం శాఖ అధికారులు సీనియర్ టైపిస్ట్ పి. రాజేష్, జూనియర్ అసిస్టెంట్ డి. రాము, కలెక్టర్ కార్యాలయం ప్రోగ్రాం ఫోటోగ్రాఫర్ సాగర్, మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొలివార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్

జి వెంకట్రాం రెడ్డి



**చౌటుప్పల్,జనవరి20 (తొలివార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో తొలివార్త దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటున్న మీడియా ప్రజలకు సమాచారంతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలను స్పష్టంగా తెలియజేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తొలి వార్త దినపత్రిక చౌటుప్పల్ ప్రతినిధి కూచిమల్ల భగవంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఓ అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి,ఆర్ఐ దీప,కట్ట సాయి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**నూతనకల్.. జనవరి 20 (తొలి వార్త) :** సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కు లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో 16 మంది లబ్ధిదారులకుగాను 5,51,000 రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బక్క హేమ్లా తండా సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన వెంకన్న,బొల్క మల్లయ్య,వీరబోయిన ఎర్రయ్య, గుగులోతు వీరన్న,సానబోయిన శంకర్,వేల్పుల నాగయ్య,బొల్క గురప్ప తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అభ్యసించే దివ్యాంగులకు ల్యాప్ టాప్/ట్యాబులు, ఉపకరణముల దరఖాస్తులు స్వీకరణ

## జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా




**భద్రాద్రి జిల్లా జనవరి 20 (తొలివార్త) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పత్రికా ప్రకటన" విడుదల చేశారు:విద్యను అభ్యసించే దివ్యాంగులకు ల్యాప్ టాప్ / ట్యాబ్ లు సహాయ ఉపకరణముల కొరకు ాదీవీమీ ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ జిల్లా నందు దివ్యాంగులైన విద్యార్థులకు డిగ్రీ, పీజీ మరియు ఉన్నత చదువులు అభ్యసిస్తున్న వారు అంధులు,బధిరులు మరియు శారీరక దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ హైదరాబాదు వారి ద్వారా సహాయ ఉపకరణములు ల్యాప్ టాప్ లు / ట్యాబులు కొరకు ఆన్లైన్ ఫ్ట్రిజు://శీఎఎం ఆన్లైన్ ద్వారా ఈనెల 30 వరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అర్హులైన వారు ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జే.ఎం. స్వర్ణలత లెనినా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. ఇతర వివరములకు 6301981960, 8331006010.

# యువకుని అదృశ్యం



**చౌటుప్పల్,జనవరి20 (తొలివార్త) :** చౌటుప్పల్ మున్సిపాలిటీలో యువకుడు అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మున్సిపాలిటీ వెంకటరమణ కాలనీకి చెందిన గోషిక నరసింహ పెద్ద కొడుకు గోషిక ఉదయ్ కిరణ్(31)అను అతను వాళ్ళ ఇంటి వద్దనే ఉంటూ నేతపని చేస్తాడు.అయితే ఈనెల18 న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో గోషిక నరసింహ పెద్ద కుమారుడు గోశిక ఉదయ్ కిరణ్, చిన్న కుమారుడు గోషిక సతీష్ చంద్ర లు ఇద్దరు పని విషయంలో మాట మాట అనుకొని గొడవపడినారు.రాత్రి 10:30 గంటల సమయంలో కిరణ్ బయటకు వెళ్తున్న ఎక్కడైనా పనిచేసుకొని బతుకుతా అని ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు.తన ఫోన్ ను ఇంట్లోనే వదిలిపెట్టి పోయినాడు.ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు.అప్పుడప్పుడు అలా బయటకు వెళ్లి మరల వెంటనే ఇంటికి వచ్చేవాడని,ఇన్ని రోజులు వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి యువకుని తండ్రి గోశిక నరసింహ ఫిర్యాదు చేశారని సిఐ తెలిపారు.వారి కుమారుడు గోశిక ఉదయ్ కిరణ్ ఎత్తు 5.5,కలర్ చామన చాయ రంగు కలదని తెలుపగా ఏఎస్ఐ కరుణాకర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

# సీఎం కప్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్ బొర్రా సుభద్ర



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జనవరి 20 ( తొలివార్త ) :** బూర్గంపాడు మండల పరిధి మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో సీఎం కప్ క్రీడా పోటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోటీలు గ్రామ సర్పంచ్ బొర్ర సుభద్ర లంచానంగా ప్రారంభించారు. ఈ సందర్బ ంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో ముందుకు రావడానికి సీఎం కప్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని క్రీడల ద్వారా క్రమశిక్షణ ఆరోగ్యం నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో నిర్వహించబడుతున్నా సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతం కావాలని అని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొక్కుల రవి,వార్డ్ మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు,యువత అధిక సంఖ్యలలో పాల్గొన్నారు.



# ఉపాధి హామీ నర్సరీలు మరియు స్కూలు సందర్శించిన ఎంపీడీవో

**ఆత్మకూర్ (యం)/ తొలి వార్త/ జనవరి 20 :** మండలంలోని పల్లెపాడు స్కూల్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో మరియు కొరటికల్ ఉపాధి హామీలు నిర్వహిస్తున్న నర్సరీని ఈరోజు పరిశీలించడం జరిగింది పల్లెపాడు గ్రామంలో మధ్యాహ్న భోజనం నిర్వహణను పిల్లలని అడిగి తెలుసుకోవడం జరిగింది.

# పాఠశాల దగ్గరలో ఉన్న ఇటుక బట్టీలను తక్షణమే మూసివేయాలి



**చెన్నూర్, జనవరి 20. (తొలివార్త న్యూస్) :** చెన్నూరు పట్టణంలోని అస్నాద్ రోడ్ లో గల ఇటుక బట్టీల వలన అందులో నుండి వెలబడుతున్నటువంటి పొగ వలన, ఇటుక బట్టి దగ్గరలో ఉన్న కేజీబీవీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థుల మీదుగా పొగ వెళ్లడం జరిగుతుంది. దీని వలన విద్యార్థినిలు అస్వస్థతకు గురవుతారని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. అదేవిధంగా ఇటుక బట్టీలలో ఇటుకను మండించినప్పుడు అందులో ఉనుక వేస్తారు, ఉనుక నుండి వెలబడుతున్నటువంటి పోగా చాలా ఘాటుగా ఉంటుంది. కావున ఈ పొగను పీల్చుకున్నటువంటి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడవలసి ఉంటుంది. కావున తక్షణమే పాఠశాల హాస్టల్ దగ్గరలో ఉన్నటువంటి, ఇటుక బట్టిలను తక్షణమే మూసివేయాలని అదేవిధంగా అట్టి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా ఈరోజు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నేతకానీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్, వడ్లకొండ సంజయ్, మాదిగ స్టూడెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు దుర్కే మోహన్, కులావివక్ష వ్యతిరేకపోరాట సమితి జిల్లా అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అస్నాద్ గ్రామం లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

## విజేత సుందరశాల, రన్నరప్ శివ్వారం జట్లు



**చెన్నూరు, జనవరి 20. (తొలివార్త న్యూస్) :** గత పదిరోజులుగా అస్నాద్ గ్రామంలో ఉత్సాహంగా జరుగుతున్న, అస్నాద్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం రోజున ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని అస్నాద్ గ్రామంలో అస్నాద్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ టోర్నీ ముగిసినట్లు నిర్వాహకులు మోరే సంపత్, జి.సదానందం, ఎండి ఫజల్, కె హరీష్ ఎం. సంపత్, ఈ.సంతోష్, శ్రీకాంత్, ప్రవీణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదిరోజుల నుండి టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ఈ టోర్నీలో 32 జట్లు పాల్గొన్నాయని, తెలిపారు. సుందర్శాల, శివ్వారం జట్లు ఫైనల్ చేరాయని, ఈ రొజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సుందరశాల టీమ్ విజయం సాధించి మొదటి బహుమతిగా ఇరవైవేల రూపాయల నగదు బహుమతితో పాటు టోర్నీ కప్పును సాధించారన్నారు. రన్నరప్ గా శివ్వారం జట్టు నిలిచి ఐదువేల రూపాయల నగదుతో పాటు శీల్డును అందుకున్నారని అన్నారు. విజేతలకు గ్రామ సర్పంచ్ బెల్లంకొండ సజిత జగన్ మోహన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల బాపుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నస్కూరి శ్రీనివాస్ లు నగదు, బహుమతులు సమకుర్చగా చెన్నూరు సీఐ దేవేందర్ రావు, ఎస్సై సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ కర్ణసాగర్ రావు లు ముఖ్య అతిథులు పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహం ప్రారంభోత్సవం చేసిన

## ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి జిల్లా జనవరి 20 (తొలి వార్త) :** అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం మల్లెల మడుగు గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు మహేష్, కుటుంబ సభ్యులను అభినందించి,నూతన గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హులైన కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా మన కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు భద్రత,గౌరవం లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్ సర్పంచ్ మచ్చ నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు భూ రెడ్డి వెంకట్ రెడ్డి ఆవుల రవి సామ క్రిష్ణా రెడ్డి చించు ఏకాంబరం భద్రారెడ్డి కొండ బత్తుల ఉపేందర్ గొల్లపల్లి నరేష్ తూము వీరరాఘవులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక మసీద్ రోడ్ లో దొంగల సైరవిహారం

## ఊరు దొంగల తెలుసుకొని వచ్చిన దొంగల



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జనవరి 20 ( తొలివార్త ) :** బూర్గంపాడు మండల పరిధిలో సారపాక మసీదు రోడ్ పుట్టపర్తి సాయిబాబా ఆలయం వీధిలో నివసించే తోకసిచ్చు రిటైర్డ్ ఎంప్లాయ్ సంజీ రాజు (లేటు ) భర్త చనిపోయిన తర్వాత వారి నివాసంలో ఒంటరిగా ఉంటున్న తోకసిచ్చు వెంకటసుబ్బలక్ష్మి ఇటీవల 10 రోజులు క్రితం సత్యాలపాడు బంధువుల ఇంటికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేరు అని గమనించిన దొంగలు గత రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్నటువంటి వెండి వస్తువులు బంగారం, కొంత డబ్బులు, దొంగలు దోచుకున్నారు విషయం తెలుసుకున్న బూర్గంపాడు ఎస్సై మేడ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్లూ కోడ్ పోలీస్ అధికారులు, సంఘటన స్థలానికి చేరుకొని అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# బార్ కౌన్సిల్ చైర్మన్ గా మన బహుజనుడు కాలేదు



**రంగారెడ్డి జిల్లా 20 జనవరి (తొలివార్త) :** 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చైర్మన్ గా మన బహుజనుడు కాలేదు కాబట్టి ఈసారి మన తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్గా బహుజనడే కావాలి అనే నినాదంతో బీసీ లాయర్స్ అసోసియేషన్ కరపత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది . ఇది తెలంగాణలోని 110 బార్ అసోసియేషన్లకు పంపించడం జరిగింది అక్కడ కూడా ఆబార్ అసోసియేషన్ న్యాయవాదులు దీన్ని రిలీజ్ చేయడం జరిగింది కాబట్టి బహుజన (బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ) మహిళ సోదర సోదరీమణులారా ఈసారి మన ఓటు మన బహుజనుల ఓటు బహుజనులకే వేసుకుందాం చాలు గత 78 సంవత్సరాలుగా మన తాతలు మన తండ్రులు మనము అగ్రకులాలకు ఓటు వేసిన పాపానికి మనకు ఈ న్యాయ రంగంలో ఏ ఒక్క శాఖలో కూడా మన జనాభా ప్రాతిపదికన జనాభా దామాషా నిష్పత్తి ప్రకారంగా మనకు రావాల్సినటువంటి మున్సిఫ్ కోర్టు నుంచి హైకోర్టు సుప్రీంకోర్టుల వరకు మన న్యాయవాద సోదరీ సోదరీమణులకు ప్రాధాన్యత లేకుండా చేశారు కాబట్టి ఇకనైనా మేల్కొని రాబోయే రోజుల్లో మన వారిని బార్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నుకొని మనకు న్యాయ రంగంలో రావలసిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా వారి ద్వారా మన డిమాండ్లు సాధించుకునే విధంగా మనం ముందుకు వెళ్దాం దయచేసి ఒక్క బహుజనుడు కూడా అగ్రకుల బార్ కౌన్సిల్ మెంబర్లకు ఓటు వేయమని మనకు మనంగా ప్రమాణం చేసుకొని ముందుకు పోతే ఖచ్చితంగా రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావచ్చు కాబట్టి బహుజన సోదర సోదరీమణులారా మనవారికి ఓటు వేసుకొని మన హక్కులు సాధించుకుందామా వాళ్లకు వేసి వాళ్ళ పల్లకీలు మోసి బానిసలుగా ఉందామా నిర్ణయించుకోవలసిన తరణం ఆసన్నమైంది మీ విజ్ఞత ప్రదర్శించండి ఓటు ఆలోచించి వేయండి డబ్బులు ఎన్ని ఇచ్చిన ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టిన మనవారికి ఓటు వేసుకోండి మన ఓటు మనకి అనే నినాదంతో ముందుకు వెళ్ళండి ఇట్లు బీసీ లాయర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పొన్నం దేవరాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది లింగం వివేక్ సామ్రాట్ మరియు మిగతా తదితరులు ఈ యొక్క పత్రిక ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది.

# భట్టి పై తప్పుడు వార్తలు రాసిన ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రవికుమార్



**భద్రాద్రి జిల్లా జనవరి 20 (తొలివార్త) :** సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ ఊహ జనిత వార్తలు రాసి నాయకులు,అధికారులను వారి కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గురి చేయవద్దు. నాయకులు, అధికారులు తప్పు చేసినా అవినీతికి పాల్పడినా, అధికారాన్ని దుర్వినియోగం చేసినా నిర్భయంగా రాయండి. కానీ,నిరాధారమైన కథనాలు రాసి ఇబ్బందులు సృష్టించొద్దు. వాస్తవాలు కాని, ఆధారాలు లేని ఊహాజనిత వార్తలు రాకుండా చూడాల్సిన బాధ్యత మీడియా యాజమాన్యాలపై ఉంది అని దళిత నాయకుడు పై తప్పుడు వార్తలు రాస్తే సహించమని అన్నారు. 40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్. ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్కపై ఏబీఎన్ రాధాకృష్ణ తన ఆంధ్రజ్యోతి పత్రికలో 'కొత్త పలుకు'లో అని రాసిన వార్త ఉంది అని గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క,గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి, ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచ డమేనన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించి నప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈ రోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం సరికాదన్నారు.మీ మీడియా వర్గాలలో గొడవలు ఉంటే మీరు చూసుకోవాలని ఎదుటివారి మీద బురద చల్లకూడదని ప్రజలను తప్పుదోవ పట్టించే మీ రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రమంతటా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షు లు చింతలపూడి రాజశేఖర్,చుంచుపల్లి మండల అధ్యక్షుడు పాల్, కొత్తగూడెం పట్టణ కన్వీనర్ ఎండి గౌసుద్దీన్ పాల్గొన్నారు.

# నేషనల్ యూత్ డే సందర్భంగా భద్రాచలం క్రీడల సామాజిక చైతన్య సేవ్ యూత్ బైక్ ర్యాలీ



**భద్రాద్రి జిల్లా జనవరి 20 (తొలి వార్త) :** భద్రాచలం పట్టణ కేంద్రంలో మంగళవారం స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా పట్టణంలో ఇటీవల నిర్వహించిన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించిన భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ బి బి సి మరియు డిపో యూత్, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక అవగాహన కార్యక్రమంగా "సేవ్ భద్రాచలం యూత్" బైక్ ర్యాలీని నిర్వహించారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో యువత చూపిన క్రీడా ఉత్సాహం, క్రమశిక్షణ, ఐక్యతను సమాజ ప్రయోజనాల కోసం ఉపయోగించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పోలీసు శాఖ సమన్వయంతో భద్రాచలం పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా సాగింది. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలుచదువుసేవ అనే మూడు అంశాలతో జీవన లక్ష్యాన్ని నిర్మించుకోవాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. టోర్నమెంట్ ద్వారా యువతలో ఏర్పడిన సానుకూల మార్పు సమాజ అవగాహన కార్యక్రమాల ద్వారా మరింత బలపడాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు ,ఎస్ఐ,లు సతీష్,శ్యామ్ ప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి పాల్గొని యువత చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందించారు. అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు పట్టణ పుర ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి ,బత్తుల సాంబయ్య రాంమోహన్ రెడ్డి బొల్లి పృథ్వీరాజ్ పాల్గొని యువతకు తమ మద్దతు తెలిపారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ బి బి సి మరియు డిపో యూత్ ప్రతినిధులు కుంజా సంతోష్, పండా అమృతరావు (అంబు), తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, మణి, శంకర్, బత్తుల రమేష్, అనిల్, శాంత కుమార్, నరేందర్, బాలు, విజయ్, మల్లి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# తెలంగాణ క్రీడ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా

# తొలివార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**మక్తల్ నియోజకవర్గం,నారాయణ పేట జనవరి 20, (తొలివార్త) :** తెలంగాణ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతులమీదుగా తొలివార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఈరోజు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తొలివార్త దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధి లాగా ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజల కొరకు నిరంతరశీ మంచి వార్తలు అందిస్తుందని కొనియాడారు. ప్రజా సేవలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి తొలి వార్త దినపత్రిక ఎంతగానో శ్రమిస్తుంది మరియు స్థానిక విలేఖరులు శక్తి వంచన లేకుండా సేకరిస్తున్నటువంటి వార్తల గురించి కూడా ప్రస్తావిస్తూ ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని అని కొనియాడారు. ఈ సందర్భంగా తొలి వార్త స్టేట్ బ్యూరో శ్రీనివాస్ మోతి ని ప్రత్యేకంగా తెలంగాణ క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. మంత్రి ప్రాతినిధ్యం వహించినటువంటి మక్తల్ నియోజకవర్గాన్ని ఇంకా ఎంతగానో అభివృద్ధి పథంలో నడిపించాలని దానికోసం పాత్రికేయ మిత్రుల నుంచి కూడా సహాయ సహకారాలు ఉండాలని కోరారు. మక్తల్ నియోజకవర్గాన్ని అలాగే నారాయణపేట జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని , అలాగే ప్రభుత్వం నుండి వందల కోట్లు ఖర్చు చేసి అయినా వెనుకబడిన ఈ జిల్లా ను అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంలో తొలివార్త స్థానిక విలేకరులు, వార్డు మెంబర్లు , స్థానిక సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం













**మొదటిపేజీ తరువాయి –** అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట టౌన్ కూడా అభివృద్ధిచేయడం జరుగుతుందన్నారు అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయ తో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదావరి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు , రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు మరియు శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ.12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com
బుధవారం 21 - 01 - 2026

## శ్రీ స్వర్ణ గిరి దేవాలయం సందర్శించిన ఎమ్మెల్యే కుంభం







**భువనగిరి రూరల్ జనవరి 20 (తొలి వార్త) :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పరిధిలోని శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి వారి వెంట భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం

### శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్,దామెర

### మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు.

**చౌటుప్పల్,జనవరి20 (తొలివార్త) :** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండలం లోని రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ దామెరలో రేపు ఉదయం 10:30 నిమిషాలకి జరుపబడుతుందని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య విచ్చేయుచున్నారు.కావున గౌరవ ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు రైతులు ఈ కార్యక్రమానికి హాజరై,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## కూరెళ్ళ, తుక్కాపురం, పుల్లయగూడెం బస్సులను పునరుద్ధరించాలని సర్పంచుల వినతి



**ఆత్మకూరు(యం), తొలి వార్త జనవరి 20 :** మోత్కూరు నుండి పనకబండ, పుల్లాయిగూడెం,కూరెళ్ళ గ్రామాల మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ సర్పంచులు యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలియజేశారు. ఇట్టి విషయంపై డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ స్పందించి సమ్మక్క సారక్క జాతర అనంతరం బస్సులు నడిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పనకబండ, పుల్లయిగూడెం, కూరెళ్ళ,తుక్కపురం గ్రామాల సర్పంచులు, రేణుక, రామలింగయ్య,ముత్తమ్మ, శ్రావణి మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య, ఉప్పల మచ్చ గిరి భాష బోయిన బుగ్గయ్య జిట్ట నాగరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఊరట: 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ సడలింపు కొనసాగింపు




**హైదరాబాద్: 20 జనవరి ( తొలివార్త ) :** తెలంగాణలో త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల (ఫ్రాజు 2026) నిబంధనలపై ఇంటర్ బోర్డు కీలక స్పష్టతనిచ్చింది. గతంలో తీవ్ర చర్చకు దారితీసిన 'ఒక్క నిమిషం' నిబంధనపై విద్యార్థులకు ఊరటనిస్తూ, ఈసారి కూడా 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ అనుమతిని కొనసాగించాలని బోర్డు నిర్ణయించింది. ప్రధానాంశాలు: ఎంట్రీ టైమ్: పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి. విద్యార్థులు ఉదయం 9.05 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతి ఉంటుంది.

**సూచన:**

9.05 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరు. ట్రాఫిక్ మరియు ఇతర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఉదయం 8.45 గంటలకే కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**పరీక్షల షెడ్యూల్:**

2026 ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి, ద్వితీయ సంవత్సర పరీక్షలు ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కానున్నాయి.

**హాల్ టికెట్లు:**

ఈసారి హాల్ టికెట్లు నేరుగా తల్లిదండ్రుల వాట్సాప్ నంబర్లకు పంపేలా బోర్డు కొత్త సదుపాయాన్ని కల్పించింది.ట్రాఫిక్ జామ్‌లు లేదా బస్సుల జాప్యం కారణంగా నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసే అవకాశం కోల్పోయి విద్యార్థులు ఆందోళనకు గురికాకూడదనే ఉద్దేశంతో ఈ 5 నిమిషాల సడలింపును అమలు చేస్తున్నట్లు బోర్డు వెల్లడించింది.

## 49 లక్షల వ్యయంతో మార్కెట్ లో మిటింగ్ హాల్,చైర్మెన్ ఛాంబర్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




**భద్రాద్రి జిల్లా జనవరి 20 (తొలి వార్త) :** ఇల్లందు పట్టణ కేంద్రంలోని మార్కెట్ లో 49లక్షల రూపాయల నిధులతో నూతననంగా మంజూరైన మార్కెట్ మిటింగ్ హాల్,చైర్మెన్ ఛాంబర్ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య, ఎమ్మెల్యే,వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు మార్కెట్ కమిటి 3 గ్రేడ్ సెక్రెటరి నరేష్ కుమార్,సూర్వైజర్ శ్రీనివాస్, డైరెక్టర్లు మాళోత్ బావు సింగ్,భూక్య శివలాల్,బొల్లి రాజు,జిగట వెంకన్న,ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,కాకటి బార్గవ్, యం డి జాఫర్,రామచంద్రు,సర్పంచ్ బానోత్ శారద,మాజీ సర్పంచ్ కల్తీ పద్మ,టౌన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప,చిల్లా విజయ భారతి శ్రీనివాస్,ప్రసన్న కుమార్ యాదవ్,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన ఉన్నత అధికారులు





**భద్రాద్రి జిల్లా జనవరి 20 తొలి వార్త :** అశ్వాపురం మండలం లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు లో భాగంగా మంగళవారం నాడు మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు విడి విడిగా కలిసి సన్మానించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర ప్రసాద్ నేతృత్వంలో ఏపీఓ సీతారామయ్య, హౌసింగ్ ఏఈ లు ఉదయ్ కుమార్,ఉదయ్ కిరణ్ మరియు ఇతర అధికారులు, ఐటిడిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ నేతృత్వంలో ఏ ఈ ఐ వి ఎన్ ప్రసాద్ మరియు ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మల్లెలమడుగు గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు ఆవుల రవి తూము పెద్ద వీరరాఘవులు గొల్లపల్లి నరేష్ గుర్రం చెన్నయ్య దారపు శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### ఎస్,ఐ, వెంకట్ రెడ్డి







**అడ్డగూడూర్ జనవరి 20(తొలి వార్త ) :** అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్ర గూడూరు గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షష్ ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరైవ్ ఏలైవ్ 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు టు వీలర్ వెహికల్స్ ఇవ్వకూడదు అన్నారు.వాహనాలకు ఇన్సూరెన్స్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలని వాహనదారులు స్పీడ్ తో వాహనాలు నడపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చిర్రగూడూర్ గ్రామ సర్పంచ్ సోమనారాయణగౌడ్, ఉప సర్పంచ్ షీలా లింగమల్లు, కూటి కంటి రమేష్ , వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు,యువకులు, గ్రామప్రజలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ నాయక్ సేవలు అభినందనీయం.. మళ్ళీ ఎంపీటీసీగా పోటీ చేయాలని ప్రజల విన్నపం

### బాలానగర్



**మొతిఘణాపూర్, 20 జనవరి (తొలి వార్త) :** మొతిఘణాపూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ నాయకత్వ పనితీరు, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం పట్ల గ్రామస్తుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రముఖ కళాకారుడు బిచ్చ ఆంజనేయులు లక్ష్మణ్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిచ్చ ఆంజనేయులు మాట్లాడుతూ.. లక్ష్మణ్ నాయక్ పదవిలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నారని, ఆయన నాయకత్వం గ్రామానికి ఎంతో అవసరమని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండే లక్ష్మణ్ నాయక్ గారు ఈసారి కూడా మోతిఘనపూర్ ఎంపీటీసీగా పోటీ చేయాలని గ్రామస్తులు మరియు అభిమానులు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.ప్రజల కోరిక మేరకు ఆయన మళ్ళీ ఎన్నికల బరిలో నిలిచి గెలిచి, గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని పలువురు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బి. ఆర్. ఎస్. పార్టీ దిమ్మేలు కూల గొట్టండి అని ముఖ్య మంత్రి వ్యాఖ్యలు అప్రజాస్వామికం

### తాటికొండ సీతయ్య మాజీఎం.పి.పి

### బి.ఆర్.ఎస్.మండల అధ్యక్షులు



**తుంగతుర్తి 20 జనవరి (తొలివార్త) :** రాజ్యాంగ పరమైన హోదా లో ఉన్న ముఖ్య మంత్రి ప్రతిపక్ష పార్టీ అయిన బి. ఆర్. ఎస్. పార్టీ దిమ్మెలను కూల్చుశీడి అని మాట్లాడాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజాస్వామ్యం లో ఉన్న పార్టీ లకు అన్ని హక్కులు సమానంగానే ఉంటాయని.. శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా. పార్టీ దిమ్మెలను కూల్చాలని చెప్పడం ప్రాజాస్వామ్య విరుద్దమని అన్నారు.గత పదేళ్లలో ఏ ఒక్కనాడైనా కెసిఆర్ ఈ విధంగా మాట్లాడితే మీ పార్టీ ఉండేదా అన్నారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ ని దిమ్మలు కొల్చమనడం ఎంతవరకు సమంజసమని అన్నారు.. ఏ గ్రామంలో పార్టీ దిమ్మెను ముట్టుకున్న ప్రజల తిరుగుబాటుకు గురికాకా తప్పదని అన్నారు.. ముఖ్యమంత్రి ఇక ముందు అయినా ఇలాంటి ప్రకటనలు మానుకోవాలని అన్నారు.. ఈ సమావేశం లో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్. మండలనాయకులు గుండగాని దుర్గయ్య గోపగాని రమేష్. పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. గొపగాని వెంకన్న. నల్లబెల్లి వెంకన్న కిరణ్ పాల్గొన్నారు.

## తెలంగాణ సీఐడీ కీలక నిర్ణయం.. ఇంటివద్దే ఫిర్యాదు




**హైదరాబాద్,జనవరి 20 (తొలి వార్త ) :** రాష్ట్ర సీఐడీ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారి పౌర కేంద్రిత పోలిసింగ్‌ను రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు పేర్కొంది బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండా వారి ఇంటి వద్దే ఫిర్యాదుల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపింది.ఈ రోజుల్లో పోలీస్‌స్టేషన్ భయంతో చాలా వరకూ నేరాలు వెలుగులోకి రావడం లేదు.పోలీసు స్టేషన్ వెళ్లాలంటే సామాజికంగా తమపై ప్రభావం పడుతుందనే భయంతో పాటు ఆర్థికంగా కొంత భారం కారణంగా చాలామంది అక్కడికి వెళ్లడానికి మొగ్గు చూపరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సీఐడీ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలు, చిన్నారుల కేసులతో పాటు పోక్సో చట్టం ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ బాల్య వివాహాలు, ర్యాగింగ్ లాంటి కేసులలో బాధితుల ఇంటివద్దే ఫిర్యాదు స్వీకరించనున్నట్లు తెలిపింది.వీటితో పాటు శారీరక దాడులు, ఆస్తి వివాదాల కేసులలో బాధితుల ఇంటివద్దే ఫిర్యాదు స్వీకరించనున్నట్లు ప్రకటించింది. బీఎన్ఎస్ న్యాయ సంహిత ప్రకారం ఫిర్యాదు స్వీకరించి అనంతరం ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందజేయనున్నట్లు పేర్కొంది. సాక్ష్యాల సేకరణ అక్కడికక్కడే చేయనున్న తెలిపింది. రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్లలో ఈ కొత్ నియమాలు సత్వరమే అమలులోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను 90 రోజుల ముందే ఇవ్వండి

### హైకోర్టు ఆదేశం

### టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను సవాల్ చేసిన న్యాయవాది విజయ్ గోపాల్

### ఇకపై టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను 90 రోజుల ముందే ఇవ్వాలని హైకోర్టు ఆదేశం.



టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను 90 రోజుల ముందే ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను సవాల్ చేసిన న్యాయవాది విజయ్ గోపాల్ రాజాసాబ్ చిత్రం టికెట్ ధరలపై ఈ నెల 9న హైకోర్టులో వాదనలు వినిపించారు. మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి టికెట్ ధరలు పెంచుతూ ఈ నెల 8న ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను కోర్టు దృష్టికి జీపీ తీసుకురాలేదని విజయ్ గోపాల్ అన్నారు. ఇకపై టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను చిత్ర విడుదలకు 90 రోజుల ముందు జారీ చేయాలని హోంశాఖకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. కోర్టు ధిక్కరణ కింద హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ అయ్యాయి. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి టికెట్ ధరల పెంపు విషయంలో నోటీసులు జారీ అయ్యాయి. కౌంటర్ దాఖలు చేయాలని జీపీని ఆదేశిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు ధరలు పెంపు : సినీ నటుడు చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా ప్రీమియర్స్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పెషల్ షోతో పాటుగా టికెట్ రేటు పెంపునకు కూడా అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా మెమో జారీ చేసింది. ఈ సినిమా జనవరి 12న గ్రాండ్‌గా రిలీజ్ అయింది. దీనికి ఒకరోజు ముందు, జనవరి 11 రాత్రి ప్రీమియర్ షో ఇచ్చింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షో ను ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ షో టికెట్ ధరను రూ.600 (జీఎస్టీతో కలిపి)గా నిర్ణయించింది. ఇక జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు టికెట్ రేట్లు పెంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది. ఈ సమయంలో సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్సులలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర అదనంగా ఉంటుంది.సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేశానని గతంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. "పుష్ప" సినిమా తర్వాత బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు ఉండదని గతంలోనే పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఈ విషయంలో తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. టికెట్ల పెంపు విషయమై తన వద్దకు ఎవరూ రావద్దని అన్నారు. ఇటీవల సినిమా టిక్కెట్లు ధరల పెంపు సంబంధించి ఏ ఫైల్ తన వద్దకు రాలేదని వెల్లడించారు. ఈ విషయంలో తనను ఎవరూ సంప్రదించలేదని తెలిపారు. తాను ఏ ఫైల్ పైనా సంతకం పెట్టలేదని స్పష్టత ఇచ్చారు. గతంలో పుష్ప సినిమా సమయంలో మహిళ చనిపోతే ఎవరూ ముందుకు రాకపోతే తానే రూ.25 లక్షలు సాయం అందించానని తెలిపారు. ఆ సినిమా నిర్మాత కూడా సాయం చేయలేదని తెలిపారు. ఆ బాధిత అబ్బాయిని ఆదుకుంటాను, చదివిస్తాను అని తండ్రికి కూడా చెప్పానని ప్రస్తావించారు. సినిమా బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు కోసం తన వద్దకు ఎవరూ రావద్దని కూడా చెప్పానని మంత్రి కోమటిరెడ్డి హైదరాబాద్ మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

## రాజధానిలో సరికొత్త విప్లవానికి నాంది

### గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీ ఏర్పాటు

### జీవ విజ్ఞానశాస్త్ర రంగంలో పరిశోధనల

### విస్తృతి పెంచేలా ప్రభుత్వం నిర్ణయం

### క్వాంటమ్ టెక్నాలజీ-బయాలజీ కలయికతో

### సరికొత్త విప్లవానికి నాంది

### క్వాంటమ్ వ్యాలీ పరిధిలోకి గ్లోబల్ క్వాంటమ్

### బయోఫౌండ్రీని తేనున్న ప్రభుత్వం




జీవ విజ్ఞాన శాస్త్ర రంగంలో పరిశోధనల విస్తృతి పెంచేలా 'గ్లోబల్ క్వాంటమ్ బయో ఫౌండ్రీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటమ్ వ్యాలీ పరిధిలోకి దీన్ని తెచ్చింది. క్వాంటమ్ టెక్నాలజీ-బయాలజీ కలయికతో సరికొత్త విప్లవానికి రాజధాని అమరావతి కేంద్రంగా మారనుంది.సంప్రదాయ కంప్యూటర్ల ద్వారా సాధ్యం కాని, ఆవిష్కరించలేని అంశాల్ని కనుగొనేందుకు క్వాంటమ్ బయోఫౌండ్రీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. మొండి వ్యాధుల్ని నయం చేసేలా సరికొత్త ఔషధాలు, ఎంజైమ్ ఇంజినీరింగ్, అత్యాధునిక చికిత్సా విధానాలు, ఆధునిక వైద్య పరికరాల తయారీ రంగాల్లో క్వాంటమ్ బయోఫౌండ్రీ ఆవిష్కరణలు చేయనుంది. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటమ్ బయోఫౌండ్రీలో టీసీఎస్, ఐబీఎం, సీఎస్ఐఆర్, ఐఐటీ దిల్లీ, సీవీజే సెంటర్, సెంటెల్లా ఏఐ వంటి అగ్రస్థాయి టెక్ పరిశోధన సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి.గ్లోబల్ క్వాంటమ్ బయోఫౌండ్రీ ద్వారా భారీగా విదేశీ పెట్టుబడులతో పాటు హైవాల్యూ ఉద్యోగాలు, పరిశోధన ఆధారిత సంస్థలు రానున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక సౌకర్యాల కల్పనతో స్టార్టప్‌లకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. హెల్త్‌కేర్, బయోటెక్, డీప్‌టెక్ స్టార్టప్‌లకు అమరావతి ప్రధాన కేంద్రంగా మారనుందని ప్రభుత్వం పేర్కొంది.దేశంలోనే మొదటిసారిగా క్వాంటమ్ పాలసీ : ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా 2025 మే నెలలో ప్రారంభమైన క్వాంటమ్ వ్యాలీ 9 నెలల్లోనే కార్యరూపం దాల్చింది. భారత్‌లోనే అత్యాధునిక ఐబీఎం 133 క్యూబిట్ క్వాంటమ్ సిస్టమ్ ఈ ఏడాది సెప్టెంబరులో అమరావతిలో ఏర్పాటు కానుంది. దేశంలోనే మొదటిసారిగా క్వాంటమ్ పాలసీ అమలు చేసిన రాష్ట్రంగా ఏపీ నిలిచింది. 60కి పైగా జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇందులో భాగస్వాములయ్యాయి.భారతదేశపు తొలి క్వాంటమ్ రిఫరెన్స్ ఫెసిలిటీ కార్యకలాపాలు ఈ ఏడాది ఏప్రిల్ 26 నుంచి ప్రారంభమవుతాయి. ప్రపంచస్థాయి సంస్థలతో వ్యూహాత్మక ఒప్పందాలు జరిగాయి. లక్ష మందికిపైగా యువత క్వాంటమ్‌లో శిక్షణ పొందుతున్నారు. క్వాంటమ్ హ్యాకథాన్లకు 137 కళాశాలల నుంచి 20 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రత్యేక శిక్షణ పొందిన వెయ్యి 56 మంది ఫ్యాకల్టీ కూడా సిద్ధంగా ఉన్నారు.ఇదిలా ఉండగా మరోవైపు ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దేశంలోనే తొలిసారి అతి పెద్ద క్వాంటమ్ విద్యా సదస్సు ద్వారా విద్యార్థుల్లో నైపుణ్య కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' కార్యక్రమాన్ని నిర్వహించారు.క్వాంటమ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోసం 50,000 మంది విద్యార్థులు, ఐటీ రంగ ఉద్యోగులు రిజిష్టర్ చేసుకున్నారు. వీరిలో 51 శాతానికి పైగా మహిళా టెక్ విద్యార్థులే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాష్ట్రంలో క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం చంద్రబాబు విద్యార్థులకు వివరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 3 వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ, 100 మందికి ఐబీఎం, టీసీఎస్ సహా సీడాక్‌లో శిక్షణ అవకాశాలు లభించాయి. ఏపీ నుంచి లక్ష మంది క్వాంటమ్ నిపుణుల్ని తయారు చేయడమే లక్ష్యంగా క్వాంటమ్ ప్రోగ్రామ్ పని చేయనుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com




# జీహెచ్ఎంసీకి కిస్తీల భారం - విభజన అనంతరం మూడోవంతుకు పడిపోనున్న ఆదాయం

**జీహెచ్ఎంసీకి తప్పని రూ.4,876 కోట్ల అప్పులభారం**

**ఆర్థిక స్థోమతపై కాపాడుకుంటున్న 'ఎఎ' రేటింగ్ పడిపోయే అవకాశం**

**3 మహానగరపాలక సంస్థలుగా ఏర్పాటుకానున్న జీహెచ్ఎంసీ - విభజనతో 30-40 శాతానికి తగ్గనున్న ఆదాయం**




విభజన పర్వం జీహెచ్ఎంసీపై ఆర్థిక భారాన్ని మోపుతోంది. ఊహించని విధంగా అప్పుల భారమంతా బల్దియాపైనే పడుతోంది. జీహెచ్ఎంసీ ఆస్తులు, అప్పుల పంపకాల గురించి ఇటీవల బ్యాంకు అధికారులతో బల్దియా సంప్రదింపులు జరపగా ఏ పేరుతో అప్పులు మంజూరయ్యాయో అదే పేరుమీద కొనసాగే కార్పొరేషన్ అప్పులు కట్టాలని బ్యాంకు అధికారులు స్పష్టం చేయడం గమనార్హం. మరోవైపు కొత్తగా ఏర్పాటు కానున్న జీహెచ్ఎంసీ పరిధిలోని నామమాత్రపు ఆదాయ వనరులు గ్రేటర్‌ను భయపెడుతున్నాయి. ఆర్థిక స్థోమతపై జీహెచ్ఎంసీ కాపాడుకుంటున్న 'ఎఎ' రేటింగ్ పడిపోయే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.దేశంలో ఏ మహా నగరపాలక సంస్థకూ లేని విధంగా జీహెచ్ఎంసీ కొన్నేళ్లుగా 'ఎఎ' రేటింగ్ సాధిస్తోంది. ఆదాయం, ఖర్చుల దృష్ట్యా ఏటికేడు పురోగతి ఉండటం, రుణాలను సకాలంలో చెల్లిస్తుండటం వంటి కారణాలతో జీహెచ్ఎంసీకి ఈ ఘనత దక్కుతోంది.జీహెచ్ఎంసీ ప్రస్తుత స్వరూపం ఫిబ్రవరి 11న మారిపోయే అవకాశం ఉంది. 3 మహానగరపాలక సంస్థలుగా ఏర్పాటవనుంది. 150 డివిజన్లతో కూడిన పాత జీహెచ్ఎంసీకి నిర్మాణ అనుమతుల రూపంలో ప్రతి సంవత్సరం రూ.1,200 కోట్ల ఆదాయం వచ్చేది. అందులో 60 శాతం రుసుము శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్ల నుంచే సమకూరేది.శివారు పట్టణ స్థానిక సంస్థలతో జీహెచ్ఎంసీని 300 డివిజన్లకు విస్తరించాక మొత్తం పరిధిని 3 గ్రేటర్ కారపొరేషన్లుగా ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. కొత్తగా శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి జోన్లతో సైబరాబాద్ మహానగరపాలక సంస్థ ఎల్బీనగర్, మల్కాజిగిరి, ఉప్పల్ జోన్లతో మల్కాజిగిరి మహానగరపాలక సంస్థలు ఏర్పాటవుతుండగా ప్రస్తుత జీహెచ్ఎంసీలో ఖైరతాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్, సికింద్రాబాద్, చార్మినార్, శంషాబాద్ జోన్లు ఉంటాయి. పన్ను, నిర్మాణ అనుమతి రుసుము వసూళ్లు కొత్తగా ఏర్పాటయ్యే గ్రేటర్ సైబరాబాద్ కార్పొరేషన్‌కు 60 శాతం మేర తరలిపోనున్నాయని, గ్రేటర్ మల్కాజిగిరి, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నామమాత్రమని అధికారులు అంచనా వేస్తున్నారు.గతంలో జీహెచ్ఎంసీ వార్షిక ఆదాయం రూ.5 వేల కోట్లు ఉండేది. అందువల్లే బ్యాంకులు జీహెచ్ఎంసీకి రూ.7 వేల కోట్ల మేర అప్పులు ఇచ్చాయి. అలా ఇప్పటివరకు బల్దియాకు రూ.4,876.76 కోట్ల అప్పుల భారం ఉంది. ప్రతి నెలా సుమారు రూ.120 కోట్ల కిస్తీ బ్యాంకుకు కడుతోంది. విభజనతో జీహెచ్ఎంసీ ఆదాయం అంచనాలు 30-40 శాతానికి తగ్గనుంది. ఈ నేపథ్యంలో నెలవారీ కిస్తీలను సమయానికి చెల్లించడం, ఉద్యోగుల జీతాల చెల్లింపు జీహెచ్ఎంసీకి భారం కానుంది. జోహెచ్ఎంసీలో విలీనమైన శివారు ప్రాంతాల్లో నిర్మాణ అనుమతుల జారీ అధికారాన్ని యథాతథంగా కొనసాగించాలని సర్కారు భావిస్తోంది. గరిష్ఠంగా 10 అంతస్తుల భవనాలకు అనుమతి ఇచ్చే అధికారాన్ని జీహెచ్ఎంసీకి కల్పించాలని చర్చలు జరుపుతోంది. నిర్మాణ అనుమతుల ద్వారా హెచ్ఎండీఏ పొందే ఆదాయం నుంచి కొంత మొత్తం జీహెచ్ఎంసీ, జలమండలి ఖాతాలకు బదిలీ చేయాలనుకుంటోంది.విలీనంతో 300 డివిజన్ల పరిధిలోని నగరానికి 20 శాతం మేర ఉద్యోగుల కొరత ఏర్పడనుంది. పారిశుద్ధ్య, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో ఎక్కువ ఖాళీలు ఉన్నాయని అధికారులు లెక్కలను తేల్చారు. మరో 1,500 మంది అవసరమని, ఉన్నతాధికారులతో తక్షణమే కమిటీ వేయాలని నిర్ణయించారు.జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10తో ముగియనుంది. తర్వాత 300 డివిజన్లను మూడు విభాగాలుగా చేసే ప్రక్రియ అధికారికంగా మొదలుకానుంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు ఉంటాయనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. జులై నాటికి నిర్వహించకపోతే 2027 వరకు జరిగే అవకాశం ఉండదని సంబంధిత అధికారులు పలు విశ్లేషణలు చేస్తున్నారు. జనగణన పూర్తవుతుందని, కొత్త జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు.

# నీటిలో కరుగుతుంది, మట్టిలో కలుస్తుంది

**ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బయోప్లాస్టిక్ ఉత్పత్తులు**

**రాజధానినగరంలో విపరీతంగా పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం**

**నిషేధిత ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నగరంలో బయోప్లాస్టిక్ ఉత్పత్తులు**

**వీటి వాడకం పెరిగేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరుతున్న అంకుర సంస్థలు**






నగరంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. వీటివల్ల డ్రైనేజీలలో నిత్యం మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానకి జరిగే కాలుష్యం మాటల్లో చెప్పలేనిది. అయితే ఈ నిషేధిత ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా నగరంలో బయోప్లాస్టిక్ ఉత్పత్తులు తయారవుతున్నాయి. ఇవి ఆరు నెలల నుంచి సంవత్సరం వ్యవధిలో భూమిలో కరిగిపోతాయి. జీడిమెట్ల, చర్లపల్లి, బాలానగర్ ప్రాంతాల్లోని యూనిట్లలో తయారవుతున్న ఈ ఉత్పత్తులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలని సంకల్పించిన ప్రభుత్వం వీటి వాడకం పెరిగేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని అంకుర సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.ప్రతి ఉత్పత్తిపై క్యూఆర్ కోడ్, సీపీసీబీ అనుమతికి సంబంధించిన నంబర్ ఉంటుంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే వెంటనే ఉత్పత్తి చేస్తున్న సంస్థ వెబ్‌సైట్‌కు తీసుకెళ్తుందని ఓ అంకుర సంస్థ నిర్వాహకుడు ప్రేమ్‌నాథ్ చెబుతున్నారు.బయోప్లాస్టిక్ అనేది సాధారణ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే పర్యావరణ అనుకూల ప్లాస్టిక్ రకం. ఇది బయోబేస్డ్ ప్లాస్టిక్, బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్, కంపోస్టబుల్ ప్లాస్టిక్ రూపాల్లో మార్కెట్‌లో లభ్యమవుతోంది. బయోబేస్డ్ ప్లాస్టిక్ పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి తయారవుతుంది. మొక్కజొన్న, బియ్యం, బంగాళదుంప, చెరుకు తదితరాల నుంచి తీసే స్టార్చ్, సెల్యులోజ్, లిగ్నో సెల్యులోజ్ నుంచి ఈ బయోప్లాస్టిక్ తయారవుతుంది. బ్యాక్టీరియా, ఫంగస్‌తో కుళ్లిపోయే బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్, కంపోస్టబుల్ ప్లాంట్లలో సులభంగా కుళ్లిపోయే కంపోస్టబుల్ ప్లాస్టిక్ కూడా ఉంటాయి. నగరంలో కంపోస్టబుల్ ప్లాస్టిక్ అందుబాటులో ఉంది. వాడిన కవర్లను సేకరించి ఇండస్ట్రియల్ కంపోస్టింగ్ పద్ధతిలో నిర్వీర్యం చేస్తారు. ఈ ఉత్పత్తులను సరకులు, కూరగాయలు తీసుకెళ్లే సంచులుగా, షాపింగ్, ప్యాకేజింగ్ పౌచ్‌లుగా, శానిటరీ డిస్పోజబుల్ బ్యాగులుగా, నర్సరీ బ్యాగులుగా, గార్బేజ్, పెట్ వేస్ట్ బ్యాగు ఉత్పత్తులుగా తయారు చేస్తారు.రాజధాని హైదారాబాద్‌ను ప్లాస్టిక్ భూతం నుంచి విముక్తి కల్పించేందుకు జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) నడుం బిగించింది. ఒకసారి ఉపయోగించి పడేసే (సింగిల్ యూస్డ్) ప్లాస్టిక్ వస్తువులపై పూర్తి నిషేధం విధించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ప్లాస్టిక్ నిషేధమే లక్ష్యంగా చట్ట సవరణ ప్రతిపాదనలను కూడా సిద్ధం చేసింది. జీహెచ్ఎంసీ చట్టం-1955లో ఒకసారి ఉపయోగించి పడేసే వస్తువుల జాబితా, కట్టడికి తీసుకోవాల్సిన కఠిన చర్యలతో పాటు నిషేధాజ్ఞలను పకడ్బందీగా అమలు చేయాలని శానిటేషన్ విభాగం ముఖ్యలక్ష్యంగా పెట్టుకుంది.స్టాలు, ఇయర్ బర్డ్స్, ప్లాస్టిక్ స్టిక్స్ ఫర్ బెలూన్స్ 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉండే కవర్లు, క్యాండి ప్లాస్టిక్ స్టిక్స్, స్పూన్లు, ఫోర్కులు, కేకులను కోసే ప్లాస్టిక్ చాకులు, ఐస్‌క్రీమ్ ప్లాస్టిక్ స్టిక్స్, ఇడ్లీ ప్లేటుపై వేసే పలుచని ప్లాస్టిక్ కవర్లు, ప్యాకింగ్‌కు ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు, ప్లాస్టిక్ ప్లేట్లు, డెకరేషన్ థర్మోకోల్, థర్మకోల్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ప్లాస్టిక్ ట్రేలు, ట్రాన్సపరెంట్ ప్యాకింగ్, ప్లాస్టిక్ జెండాలు, ఇన్విటేషన్ కార్డులు, సిగరెట్ ప్యాకెట్లపై వాడే పలుచని కవర్ల వంటి వాటిపై పూర్తగా నిషేధం ఉండనుంది.

వ్యాపార కేంద్రాలు, ఇళ్ల ద్వారా సేకరించే రోజువారీ చెత్త : 9 వేల టన్నులు
అందులో ప్లాస్టిక్ పరిమాణం : 549 టన్నులు (6.1 శాతం)
అందులో రీసైక్లింగ్ అయ్యేది : 22 టన్నులు మాత్రమే (4 శాతం)
విద్యుదుత్పత్తి కేంద్రంలో బూడిద అయ్యేది : 230 టన్నులు (42 శాతం)
ఎందుకూ పనికిరాని, చెత్తకుప్పల్లో మిగిలిపోయే ప్లాస్టిక్ : 297 టన్నులు (54 శాతం)
సగటున ఒక వ్యక్తి నుంచి ఉత్పత్తి అయ్యేది : 733 గ్రాములు
ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే : 2.2 కేజీలు

# వివాహేతర సంబంధంతో భర్తను చంపించిన భార్య

**ముగ్గురు అరెస్ట్**

**తాపీ మేస్త్రితో భార్యకు వివాహేతర సంబంధం**

**భార్యాభర్తల మధ్య గొడవలు - విడాకులు కోరిన భార్య**

**నిరాకరించిన భర్త - అడ్డు తొలగించుకునేందుకు హత్య చేశారన్న డీఎస్పీ శ్రావణి**




సంస్కృతీ సంప్రదాయాలకు పుట్టినిల్లయిన భారత్‌లో వివాహ వ్యవస్థకు బీటలు పడుతున్న సూచనలు ఆందోళన కలిగిస్తున్నాయి. పాశ్చాత్యులు మన కుటుంబ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆచారాలకు పెద్దపీట వేస్తూ అనుసరిస్తున్నారు. పాశ్చాత్య ధోరణులకు అనుగుణంగా వ్యవహరిస్తూ అదే ప్రగతి అన్నట్లుగా వ్యవహరించడం బాధాకరం. కుటుంబాలు కూడా వివాహేతర సంబంధాలతో చిన్నాభిన్నమవుతున్నాయి.వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయాలని భార్య భావించింది. దీనికి ప్రియుడి సాయం కోరింది. ప్రియుడు తన దగ్గర బంధువుతో కలిసి హత్య చేశారు. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని చూసి చివరికి పోలీసులకు చిక్కారు. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది.ప్రియుడితో కలిసి భర్త హత్య: అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన దేగల చిన్న, కొండమ్మలకు 15 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నారు. 2024వ సంవత్సరంలో భార్యాభర్తలు తెనాలిలో కూలి పనికి వెళ్లారు. ఇక్కడ తాపీ మేస్త్రి గణేశ్‌తో కొండమ్మకి పరిచయం ఏర్పడింది. ఇది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. కొండమ్మ భర్తకు విషయం తెలియడంతో తన భార్యను తీసుకొని స్వగ్రామానికి తిరిగి వచ్చేశాడు. అయినప్పటికీ కొండమ్మ తరచూ గణేశ్‌తోనే ఫోన్‌లో మాట్లాడుతుండేది.ఈ విషయంపై ప్రతిరోజు భార్యాభర్తలిద్దరికీ తరచూ గొడవలు జరిగేవి. కొండమ్మ తనకు విడాకులు ఇచ్చేయాలని అడగడంతో విడాకులకు చిన్న నిరాకరించాడు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న తన భర్తను తొలగించుకోవాలని విషయాన్ని ప్రియుడు గణేశ్ వద్ద కొండమ్మ చెప్పింది. దీంతో గణేశ్ తన బంధువైన శివ కుమార్ ఈనెల 14వ తేదీన ఆ ప్రాంతానికి వచ్చాడు. రాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై వస్తున్న చిన్నపై గణేశ్, శివ కుమార్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.అనంతరం దగ్గర్లో ఉన్న టేకు తోట వద్దకు తీసుకెళ్లి ఉరివేసి హత్య చేశారు. ఆపై రోడ్డుపైన ద్విచక్ర వాహనం పక్కన మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారు. రోడ్డు ప్రమాదంగా పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ అనుమానంతో విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. చిన్నను హత్య చేసిన ఘటనకు సంబంధించి భార్య కొండమ్మ, ప్రియుడు గణేశ్‌తో పాటు హత్యకు సహకరించిన శివకుమార్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు."ద్విచక్రవాహనంపై వస్తున్న చిన్నపై గణేశ్, శివ కుమార్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం దగ్గర్లో ఉన్న టేకు తోటకు తీసుకెళ్లి ఉరివేసి హత్య చేశారు. ఆపై రోడ్డుపైన ద్విచక్ర వాహనం పక్కాగా మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారు. అనుమానంతో విచారణ చేయగా అసలు విషయం బయటపడింది. భార్య కొండమ్మ, ప్రియుడు గణేశ్‌తో పాటు హత్యకు సహకరించిన శివకుమార్‌ను అరెస్టు చేశాం". -శ్రావణి, డీఎస్పీవివాహేతర సంబంధాలు ప్రమాదకరమైన సామాజిక సమస్యగా పరిణమించాయి. రహస్య సంబంధాల కారణంగా భయంకరమైన హత్యలు, దాడులు, అపహరణలతోపాటు అనేక ఘోరమైన నేరాలు జరుగుతున్నాయనీ, అవి రోజు రోజుకూ భయంకరంగా పెరుగుతున్నాయని మద్రాస్ హైకోర్టు గతంలో వ్యాఖ్యానించింది. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ఇటీవల విడుదల చేసిన గణాంకాలు ప్రేమ వ్యవహారాలు, వివాహేతర సంబంధాలు హత్యలకు అతిపెద్ద కారణమనీ, వీటివల్ల నేరాల శాతం పెరిగినట్లు స్పష్టం చేశాయి. ఇలాంటి సంబంధాలు పెరగడానికి రకరకాల కారణాలు దోహదపడుతున్నాయి.కొంతమంది యుక్తవయస్సు రాగానే పెళ్లి చేసుకొని, జీవితంలో స్థాయి, స్థిరత్వం వచ్చాక, జీవితాన్ని ఆస్వాదించలేదని భావిస్తారు. శారీరక, మానసిక బలహీనత, ఆర్థికపరమైన, శారీరక అసంతృప్తి, కాంక్ష, భావోద్వేగాలు, ప్రాధాన్య వైవిధ్యాలు, ఉత్సాహం, విసుగు, మార్పు, కొత్తదనాన్ని కోరుకోవడం, భాగస్వామికి తగిన విలువ ఇవ్వకపోవడం, ఆసక్తులు పంచుకోకపోవడం, తగిన సమయాన్ని కేటాయించకపోవడం ఇలాంటివి ఇతర వ్యక్తుల ఆకర్షణలో పడటానికి కారణమై వివాహేతర సంబంధాలను ఏర్పరచుకోవడానికి దారి తీస్తున్నాయి.వ్యక్తిగత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పొందే సాయాలు చాలాసార్లు వివాహేతర సంబంధాల బాటపడుతుంటాయి. ఉద్యోగంలో ఎదుగుదల కోసమూ ఇలాంటి సంబంధాల దిశగా సాగుతుంటారు. అంతర్జాలంలో అందుబాటులో ఉన్న అశ్లీల సాహిత్యం, వీడియోలూ ప్రేరణగా పనిచేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు సైతం అపరిచిత సంబంధాలకు దారి తీస్తున్నాయి.ఇళ్లల్లో కుటుంబ సభ్యుల మధ్య సాధారణ అవసరాల కోసం ఉపయోగించే మాటలే తప్ప ఆప్యాయతలను పంచుకునే పలుకులే కరవయ్యాయి. ఫలితంగా బంధాలు బలహీనపడుతున్నాయి. తల్లి, తండ్రి, కుమారుడు, కుమార్తె అందరూ ఒకే ఇంట్లో ఉంటున్నప్పటికీ మానసికంగా ఎవరి దోవ వారిదే అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే బయటి వ్యక్తులతో కొత్త బంధాలు పుడుతున్నాయి.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయాబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### వైద్యుడిని సంప్రదించాలి

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

### ఆహారంపై శ్రద్ధ

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.

### సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

### ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
# షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బీ6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బీ6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బీ6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

# సంవత్ 2082 సిఫార్సులివే.. దేశీయ స్టాక్ మార్కెట్లలో కొత్త సంవత్సరం మొదలైంది




ఈ దీపావళితో సంవత్ 2082 వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాదికిగాను ఆయా ప్రధాన బ్రోకరేజీ సంస్థలు తమ అంచనాలను, సిఫార్సులను ప్రకటించాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో కొత్త సంవత్సరం మొదలైంది. ఈ దీపావళితో సంవత్ 2082 వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాదికిగాను ఆయా ప్రధాన బ్రోకరేజీ సంస్థలు తమ అంచనాలను, సిఫార్సులను ప్రకటించాయి. మదుపరులు ఏయే షేర్లలో పెట్టుబడులు పెడితే లాభిస్తుందో పేర్కొన్నాయి. ఆ వివరాల్లోకి వెళ్తే..ఎల్‌కేపీ సెక్యూరిటీస్ఈ బ్రోకరేజీ.. బజాజ్ ఫైనాన్స్, దివీస్ ల్యాబ్స్, నైకా, ఎస్బీఐ, ఎస్బీఐ కార్డ్స్, స్విగ్గీ వంటి షేర్లను సిఫార్సు చేస్తున్నది. ఈ ఏడాది ఇవి ఆకర్షణీయమని పేర్కొంటున్నది.ఐసీఐసీఐ డైరెక్ట్హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్, ఏఐఏఇంజినీరింగ్, కేన్స్ టెక్నాలజీ, డాటాప్యాటర్న్స్,గ్రీన్‌లామ్‌ఇండస్ట్రీస్‌లలో పెట్టుబడులు లాభదాయకం అని ఐసీఐసీఐ డైరెక్ట్ అంచనా వేస్తున్నది.హెచ్‌డీఎఫ్‌సీసెక్యూ రిటీస్అసోసియేటెడ్ ఆల్కహాల్స్ అండ్ బ్రూవరీస్,హ్యాపీఫోర్జింగ్స్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ,భారతీ ఎయిర్‌టెల్, ఐడీఎఫ్‌సీఫస్ట్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, నార్తర్న్ ఏఆర్‌సీ క్యాపిటల్, షీలా ఫోం, ఎంఎస్‌టీసీ, పిడిలైట్ ఇండస్ట్రీస్ షేర్లు మంచి రాబడులను అందిస్తాయన్న విశ్వాసాన్ని ఈ బ్రోకరేజీ వ్యక్తం చేస్తున్నది.జేఎం ఫైనాన్షియల్మారుతీ సుజుకీ, ఫియం ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్, అపోలో హాస్పిటల్స్, లాయిడ్స్ మెటల్స్, రత్నమణి మెటల్స్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్, అనంత్ రాజ్, యూరేకా ఫోర్బ్స్, ఆస్ట్రల్ షేర్లను జేఎం ఫైనాన్సియల్ సిఫార్సు చేస్తున్నది%జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌టాటా మోటర్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోల్ ఇండియా, ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో షేర్లలో పెట్టుబడులు ఈ ఏడాది లాభదాయకం అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ భావిస్తున్నది.చాయిస్ బ్రోకింగ్‌బీడీఎల్, అశోక్ లేలాండ్, సెయిల్, ఫెడరల్ బ్యాంక్, సిప్లా షేర్లు ఈ బ్రోకరేజీ ప్రధాన సిఫార్సు.ఏంజిల్ వన్‌వీఏ టెక్ వాబ్యాగ్, ఐఈఎక్స్, సాగిలిటి, స్కిప్పర్, ట్రాన్స్‌రైల్ లైటింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఆప్టస్ వాల్యూ హౌజింగ్ షేర్లను ఈ బ్రోకరేజీ సిఫార్సు చేస్తున్నది.ఆనంద్ రాఠీఅవెన్యూ సూపర్‌మార్ట్స్, తిలక్‌నగర్ ఇండస్ట్రీస్, బీఎస్‌ఈ లిమిటెడ్, ఫియం ఇండస్ట్రీస్, శక్తి పంప్స్, బ్లాక్‌బక్ షేర్లు లాభదాయకం అంటున్నది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లకు పాలసీ మద్దతు, తయారీ రంగం బలోపేతం వంటి అంచనాలతో ఈ సిఫార్సులు చేస్తున్నది. యాక్సిస్ సెక్యూరిటీస్‌రెయిన్‌బో చిల్డ్రన్ మెడికేర్, డోమ్స్ ఇండస్ట్రీస్, కేఈసీ ఇంటర్నేషనల్, చాలెట్ హోటల్స్, మిందా కార్ప్, కొటక్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, కాఫోర్జ్ షేర్లు ఆకర్షణీయమన్నది యాక్సిస్ సెక్యూరిటీస్ అభిప్రాయం.కొటక్ ఈక్విటీస్ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, అకుటాస్ కెమికల్, కుమ్మిన్స్ ఇండియా, ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో పెట్టుబడులు ఈ బ్రోకరేజీ లాభదాయకమంటున్నది.జియోజిత్జీఎస్బీఐ, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యునీలివర్, మారుతీ, యాక్సిస్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, హీరో, సుజ్లాన్ ఎనర్జీ, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, కెన్‌ఫిన్ హోమ్స్, హెచ్‌జీ ఇన్‌ఫ్రా షేర్లను సిఫార్సు చేస్తున్నది.గమనిక: ఈ సిఫార్సులు, అంచనాలు మదుపరుల అవగాహన కోసమే. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు తీవ్ర ఒడిదొడుకులకు లోనై ఉంటాయి. కాబట్టి మదుపు చేసే ముందు నిపుణుల సలహా తీసుకుని, మరింత జాగ్రత్తగా ముందుకెళ్లడం ఉత్తమం.

## ఈ ఐదూ మరువద్దు.. యువ ఉద్యోగుల ఆర్థిక ప్రణాళికల కోసం నిపుణుల సలహాలు కెరియర్ ఆరంభంలో ఆదాయ,

వ్యయాల్లో తరచూ మార్పులు చోటుచేసుకుంటూ ఉంటాయి. కాబట్టి మీ అవసరాలు, జీవనశైలి, చిన్నపాటి అత్యవసర నిధితో ఓ బడ్జెట్‌ను పెట్టుకోండి. యువ ఉద్యోగుల ఆర్థిక ప్రణాళికల కోసం నిపుణుల సలహాలుసౌకర్యవంతమైన బడ్జెట్కెరియర్ ఆరంభంలో ఆదాయ, వ్యయాల్లో తరచూ మార్పులు చోటుచేసుకుంటూ ఉంటాయి. కాబట్టి మీ అవసరాలు, జీవనశైలి, చిన్నపాటి అత్యవసర నిధితోఓబడ్జెట్‌నుపెట్టుకోండి.కానీ దీన్ని కచ్చితంగా పాటించనవసరం లేదు. ఈ బడ్జెట్ లక్ష్యం కేవలం ఎలాంటి ఒత్తిళ్లు, ఆంక్షలు లేని ఆర్థిక క్రమశిక్షణనుఅలవర్చుకోవడానికి అంతే.ఆరోగ్య బీమా కీలకంఆరోగ్య బీమా విషయంలో రాజీ పడవద్దు. మీకు, మీ కుటుంబ సభ్యులకు తగిన రీతిలో ఆరోగ్య బీమా అవసరం. ముఖ్యంగా మీరు పనిచేస్తున్న సంస్థ ద్వారా అందే ఆరోగ్య బీమా పరిమితంగా ఉన్నప్పుడు.. సమగ్ర స్థాయిలో హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకోవాల్సిందే. ఇక జీవిత బీమా ఈ సమయంలో తప్పనిసరి ఏం కాదు. మీ మీద ఆధారపడి ఉన్నవారు ఉన్నప్పుడే లైఫ్ ఇన్సూరెన్స్‌పై దృష్టి పెట్టండి. అన్నింటి కంటే ముఖ్యంగాపన్నులను ఆదా చేయడానికే బీమాను తీసుకోవద్దుదీర్ఘకాల పెట్టుబడులు వద్దుకెరియర్ ఆరంభంలో ఇంటిని కొనుగోలు చేయడం అంతగా తెలివైన నిర్ణయమైతే కాదు. దీనివల్ల మీపై దీర్ఘకాలంగా ఆర్థిక భారం పడగలదు. కనుక మీ కష్టార్జితం ఏండ్ల తరబడి ఒక్కే దగ్గర చిక్కుకునేలా నిర్ణయాలు తీసుకోకండి. స్వల్పకాలిక పెట్టుబడులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలనుఅన్వేషించండి.ఈ ఎల్‌ఎస్ఎస్‌యువ సంపాదనపరులు ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీము (ఈఎల్‌ఎస్‌ఎస్)లను పరిశీలించడం ఉత్తమం. దీనివల్ల స్టాక్ మార్కెట్ లాభాలను ఒడిసి పట్టుకోవచ్చు. పైగా ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కిందపన్నుమినహాయింపు ప్రయోజనాలనూ పొందవచ్చు. కాబట్టి సంప్రదాయ పన్ను ఆదా పెట్టుబడి సాధనాల కంటే.. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఈఎల్‌ఎస్‌ఎస్‌లోకి ప్రవేశించి, షార్ట్‌లాకిన్‌పీరియడ్‌లో పెట్టుబడులకు దిగండి.అయితేస్టాక్‌మార్కెట్ పెట్టుబడులు తీవ్ర ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కనుక పరిమిత స్థాయిలో,నిపుణుల మార్గదర్శకత్వంలో ముందుకెళ్తే మంచిది.క్ష్యాలకు తగినట్టుగా..మ్యూచువల్ ఫండ్స్, ప్రావిడెంట్ ఫండ్ వంటి పెట్టుబడి సాధనాలపై దృష్టి పెట్టండి. ఇవి మీ లక్ష్య సాధనకు వీలుగా ఉంటాయి. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా మీ దీర్ఘకాలిక లక్ష్యాలనూ నెరవేర్చగలవు. అలాగే అనవసరపు ఖర్చులు, అప్పుల జోలికి వెళ్లవద్దు. హంగులు, ఆర్భాటంగా ఉండే జీవనశైలికి దూరంగా ఉండండి. ప్రాధాన్యతల ఆధారంగా మీ ఆదాయాన్ని విభజిస్తే మెరుగైన ఫలితాలుంటాయి.




## ఆటోకు పండుగ కిక్కు.. కలిసొచ్చిన జీఎస్టీ రేట్ల తగ్గింపులు.. రికార్డుస్థాయి వాహన విక్రయాలు



దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశీయ మార్కెట్‌లో వాహన విక్రయాలు అదిరిపోయాయి. గత నెల అక్టోబర్‌లో మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటర్స్, కియా తదితర కంపెనీల కార్లు పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. పండుగ సీజన్‌తోపాటు వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) తగ్గింపులు కలిసొచ్చాయనిమార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆయా సంస్థలు విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత ఏడాది కనిష్ఠంగా 5 శాతం నుంచి గరిష్ఠంగా 40 శాతం వరకు సేల్స్ పెరిగినట్టు తేలింది. 'మొత్తంగా అక్టోబర్‌లో గణనీయంగా కార్లు అమ్ముడయ్యాయి. నిరుడు ఇదే నెలతో చూస్తే 20 శాతానికిపైగా పెరుగుదల నమోదైంది' అని దేశీయ ఆటో రంగ దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మార్కెటింగ్-సేల్స్ విభాగానికి చెందిన పార్థో బెనర్జీ మీడియాకు తెలిపారు.అక్టోబర్‌లో ఈ స్థాయిలో రిటైల్ అమ్మకాలు జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇక నవరాత్రులతో మొదలైన 40 రోజుల పండుగ సీజన్‌లో 5 లక్షల బుకింగ్స్ ఉన్నాయని, 4.1 లక్షల రిటైల్ సేల్స్ జరిగాయని వెల్లడించారు. 2024తో పోల్చితే సుమారు ఇది రెట్టింపు అని పేర్కొన్నారు. అలాగే జీఎస్టీ రేట్ల తగ్గింపుతో చాలామంది కస్టమర్లు కార్లను కొనేందుకు ఆసక్తి చూపారని వివరించారు. కాగా, ఆరంభ శ్రేణిలో ఆల్టో, ఎస్-ప్రెస్సో మాడళ్లకు ఈసారి గిరాకీ తగ్గుముఖం పట్టగా.. కంపాక్ట్ కార్లలో బాలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వాగనార్ మాడల్స్ విక్రయాలు పెరిగాయి. బ్రెజ్జా, ఫ్రాంక్స్, ఎర్టిగా, గ్రాండ్ విటారా, ఇన్విక్టో, జిమ్నీ, విక్టోరిస్, ఎక్స్‌ఎల్6 వంటి యుటిలిటి వెహికిల్స్ విక్రయాలూ పుంజుకున్నాయి. ఈకో వ్యాన్‌కూ మంచి ఆదరణే లభించింది.ఇక దేశీయ మార్కెట్‌లో హ్యుందాయ్ వాహన విక్రయాలు గతంతో చూస్తే 3 శాతానికిపైగా క్షీణించాయి. క్రెటా, వెన్యూ మాడళ్లకు తప్ప మిగతా వాటికి కస్టమర్ల నుంచి అంతంతమాత్రంగానే ఆదరణ లభించింది. మరోవైపు టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటానే 47,000 యూనిట్లకుపైగా ఉన్నది. మొత్తం అక్టోబర్‌లో 61,295 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వెహికిల్స్ సేల్స్ కూడా నిరుడుతో పోల్చితే 5,355 యూనిట్ల నుంచి 9,286 యూనిట్లకు పుంజుకున్నాయి.నవరాత్రి, దీపావళి మధ్య లక్ష వాహనాలకుపైగా టాటా మోటర్స్ డెలివరీ చేయడం గమనార్హం. గతంతో చూస్తే ఏకంగా 33 శాతం పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లో దూసుకుపోతున్న కియా ఇండియాకు ఇటీవలి కారెన్స్ క్లావిస్, కారెన్స్ క్లావిస్ ఈవీ మాడళ్లు మరింత జోష్‌నిస్తున్నాయి. అక్టోబర్ అమ్మకా ల్లో ఈ రెండింటి వాటానే 25 శాతందాకా ఉన్నది. మొత్తానికి దసరా, ధనత్రయోదశి, దీపావళి పండుగలతోపాటు జీఎస్టీ 2.0 సంస్కరణలు భారతీయ ఆటో మార్కెట్‌కు కొత్త కళను తెచ్చిపెట్టాయనే చెప్పవచ్చు.

## జీఎస్టీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి

జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి. కుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ వసూళ్లు మాత్రం భారీగా పుంజుకున్నాయి.నెలకుగాను రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.87 లక్షల కోట్లతో పోలిస్తే 4.6 శాతం పెరిగాయని తెలిపింది. కానీ, ప్రస్తుత సంవత్సరంలో ఇంత కనిష్ఠ స్థాయి వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. సరాసరిగా ఈ ఏడాది 9 శాతం వృద్ధి నమోదైంది. సామాన్యుడికి ఊరట కల్పించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ 375 ఉత్పత్తులపై జీఎస్టీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చేలా తీసుకున్న నిర్ణయంతో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ధరలు భారీగా తగ్గాయి.గత నెలలో వసూలైనదాంట్లో దేశీయంగా వసూలైనవి రూ.1.45 లక్షల కోట్లు కాగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన పన్నుతో రూ.50,884 కోట్లు సమకూరాయి. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్లు 6.5 శాతం పెరిగి రూ.1.86 లక్షల కోట్లకు చేరుకోగా, సెప్టెంబర్‌లో 9.1 శాతం ఎగబాకి రూ.1.89 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పండుగ సీజన్ కావడం వల్లనే జీఎస్టీ వసూళ్లు ఈ మాత్రమైన నమోదయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి భారీ జీఎస్టీ రేట్ల కోతలు అమలులోకి వచ్చినప్పటికీ పన్ను వసూళ్లు మాత్రం స్వల్పంగా పెరిగాయని, ఈ డిమాండ్ క్రమంగా పెరుగుతుందని ఆశిస్తున్నట్టు ప్రైస్ వాటర్‌హౌజ్ అండ్ కో ఎల్‌ఎల్‌పీ పార్టనర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రాష్ట్రాల్లో పెరిగిన వసూళ్లుపలు రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, హార్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ఆయా రాష్ట్రాల్లో తయారీరంగం, సర్వీసెస్, పండుగ సీజన్ కూడా తోడవడం కలిసొచ్చిందని జలాన్ చెప్పారు. ముఖ్యంగా వాహన ధరలు భారీగా పడిపోవడం, పండుగ సీజన్ కూడా కావడంతో ఎగబడి కొనుగోళ్లు జరిపారు. అలాగే ఎఫ్‌ఎంసీజీ, దుస్తులు, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ విభాగాలు అంచనాలకుమించి రాణించినట్టు చెప్పారు.




## జీఎస్టీ, ఆటో సేల్స్ కీలకం! దేశీయ స్టాక్ మార్కెట్లు లాభనష్టాల మధ్య ఊగిసలాడుతున్నాయి.



మదుపరులు పెట్టుబడులు, అమ్మకాల ఒత్తిడి నడుమ కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో సూచీలకు ఒడిదొడుకులు తప్పట్లేదు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే.. నష్టాలకే పరిమితమయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభనష్టాల మధ్య ఊగిసలాడుతున్నాయి. మదుపరులు పెట్టుబడులు, అమ్మకాల ఒత్తిడి నడుమ కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో సూచీలకు ఒడిదొడుకులు తప్పట్లేదు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే.. నష్టాలకే పరిమితమయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 273.17 పాయింట్లు లేదా 0.32 శాతం పడిపోయి 83,938.71 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 73.05 పాయింట్లు లేదా 0.28 శాతం దిగజారి 25,722.10 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా మదుపరులు లాభాల స్వీకరణకే పెద్దపీట వేస్తారన్న అంచనాలున్నాయి. అయినప్పటికీ అక్టోబర్ నెలకుగాను దేశీయ వాహన అమ్మకాలు, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) గణాంకాలు ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం తీసుకొస్తే కొనుగోళ్లకు ఆసక్తి కనబర్చవచ్చు.కాబట్టి ఆటో, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లు ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తాయన్న అభిప్రాయాలైతే మెజారిటీ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, ఇతర అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 25,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,900-26,200 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.గమనిక..స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయి ఉత్పత్తి..

## యంగ్‌వన్ సీఎండీ కిహక్‌సాంగ్ వెల్లడి



కొరియాకు చెందిన టెక్స్‌టైల్ సంస్థ యంగవన్..తెలంగాణలో ఏర్పాటు చేసిన ప్లాంట్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధమైంది. వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో రూ.840 కోట్ల పెట్టుబడితో 261 ఎకరాల స్థలంలో వస్త్ర పరిశ్రమను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ యూనిట్‌ను కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కిహక్‌సాంగ్ శనివారం సందర్శించారు. కొరియాకు చెందిన టెక్స్‌టైల్ సంస్థ యంగవన్..తెలంగాణలో ఏర్పాటు చేసిన ప్లాంట్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధమైంది. వరంగల్ జిల్లాలోని వచ్చే ఏడాది ప్రారంభించనున్నట్టు చెప్పారు.మిగతా ఐదు యూనిట్లకు సంబంధించి అక్కడి కంపెనీ ఉన్నతాధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. పనుల్లో వేగం పెంచి వచ్చే మార్చి నాటికి అన్ని యూనిట్లలో ఉత్పత్తులను ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం ఈ యూనిట్‌లో 300 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, మిగతా ఐదు యూనిట్లు అందుబాటులోకి వస్తే మొత్తం 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. వస్త్ర పరిశ్రమకు తెలంగాణ రాష్ట్రం అనువైనది కావడంతో ఇక్కవ యూనిట్‌ను నెలకొల్పాలని ముందుకొచ్చినట్టు చెప్పారు.

## పడిపోయిన కోల్ ఇండియా ఉత్పత్తి..




బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలో అతిపెద్ద సంస్థయైన కోల్ ఇండియా ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. 56.4 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసినట్టు ప్రకటించింది. బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలో అతిపెద్ద సంస్థయైన కోల్ ఇండియా ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. అక్టోబర్‌లో 56.4 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసినట్టు ప్రకటించింది. కిందటేడాది ఇదే నెలలో ఉత్పత్తి చేసిన 62.5 మిలియన్ టన్నులతో పోలిస్తే 9.8 శాతం తగ్గిందని పేర్కొంది. అకాల వర్షాలు, పండుగ సెలవులు దెబ్బతీశాయి.కోల్ ఇండియాకు చెందిన సబ్సిడరీ సంస్థలు నిరాశాజనక పనితీరు కనబర్చడం కూడా కారణమే. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలంలో కంపెనీ ఉత్పత్తి కూడా 4.5 శాతం తగ్గి 385.5 మిలియన్ టన్నులకు జారుకున్నది. దేశవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న బొగ్గులో కోల్ ఇండియానే 80 శాతం ప్రొడ్యూస్ చేస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 875 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఐఐబీఎక్స్‌లో ఎస్బీఐ గోల్డ్ ట్రేడింగ్

State Bank of India

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ.. ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ (ఐఐబీఎక్స్)పై ప్రత్యేక కేటగిరీ క్లయింట్ (ఎస్‌సీసీ)గా చేరింది. తద్వారా ఐఐబీఎక్స్‌లో తమ మొదటి గోల్డ్ ట్రేడ్ నిర్వహించింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ.. ఇండియా ఇంటర్నేషనల్ బులియన్ ఎక్స్ఛేంజ్ (ఐఐబీఎక్స్)పై ప్రత్యేక కేటగిరీ క్లయింట్ (ఎస్‌సీసీ)గా చేరింది. తద్వారా ఐఐబీఎక్స్‌లో తమ మొదటి గోల్డ్ ట్రేడ్ నిర్వహించింది. ఈ మేరకు శనివారం బ్యాంక్ ప్రకటించింది. ఇది పరిశ్రమకు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు ప్రభావవంతమైన, పారదర్శకమైన ట్రేడింగ్‌కు కలిసిరాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.కాగా, గత ఏడాదే ఐఐబీఎక్స్‌లో ట్రేడింగ్-కమ్-క్లియరింగ్ సభ్యత్వం సాధించిన తొలి బ్యాంక్‌గా ఎస్బీఐ అవతరించింది. ఇప్పుడు ఎస్‌సీసీగా ఎస్బీఐ చేరింది. దీంతో ఐఐబీఎక్స్ ద్వారా జరిగే పసిడి దిగుమతుల్లో జ్యుయెల్లర్స్, బులియన్ ట్రేడర్లు, ఇతర భాగస్వాములకు గొప్ప మద్దతు లభించినట్టైంది. దీనిపట్ల బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి ఆనందం వ్యక్తం చేశారు.



# శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి టీం నుంచి మరో క్రేజీ న్యూస్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ ప్రాజెక్ట్ నారీ నారీ నడుమ మురారి సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. పండుగ మొదలయింది అంటూ మేకర్స్ మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. అద్భుతమైన ఓపెనింగ్ వీక్ తర్వాత ప్రేక్షకులను వస్తున్న డిమాండ్ నేపథ్యంలో మరిన్ని థియేటర్లతో మీ ముందుకు వస్తోంది అంటూ కొత్త లుక్ విడుదల చేశారు. ఇంకేంటి మరి సంక్రాంతి విన్నర్‌గా నిలిచిన ఈ చిత్రంపై మీరూ ఓ లుక్కేయండి. ఈ సంక్రాంతికి అసలైన పండుగ ఆఫర్.. ఎంఆర్‌పీ ధరలకే టికెట్లు.. అదనపు ఛార్జీలు ఏం లేవు.. అంటూ శర్వానంద్ టీం ప్రమోషనల్ స్ట్రాటజీ పర్‌ఫెక్ట్‌గా వర్కవుట్ అయినట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఆటోడ్రైవరైన కమెడియన్ సత్య ఓ మహిళను ఆస్పత్రికి తీసుకొచ్చిజాగ్రత్త దింపేసి వెళ్లే క్రమంలో.. ఆ మహిళ డబ్బులు తీసుకో బాబు అని అంటే.. అయ్యో వద్దమ్మా గర్భిణీ స్త్రీల దగ్గర డబ్బులు తీసుకోనమ్మా సత్య అంటాడు. నేను ప్రెగ్నెంట్ కాదు అని ఆ మహిళ అనే ఫన్నీ సన్నివేశంతో షురూ అయింది ట్రైలర్. ఆ తర్వాత బీటెక్ చదివి ఆర్కిటెక్ట్‌గా పనిచేసే క్రమంలో శర్వానంద్‌కు సంయుక్తా మీనన్, సాక్షి వైద్య కలుస్తారు. ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడనే నేపథ్యంలో ఎంటర్‌టైనింగ్‌గా సాగే ఈ సినిమాను మూవీ లవర్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించిన ఈ ప్రాజెక్ట్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కించారు.



## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న మెగాస్టార్ సినిమా..
## తొలి వారం రూ.292 కోట్ల వసూళ్లతో సంచలనం

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ 'మన శంకర వరప్రసాద్ గారు' (మీ+) బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా ఆకట్టుకునేలా రూపొందిన ఈ చిత్రం విడుదలైనప్పటి నుంచే హౌస్‌ఫుల్ షోలను నమోదు చేస్తూ, అద్భుతమైన వసూళ్లతో ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా మొదటి వారం పూర్తయ్యే సరికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.292 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఇదే జోరు కొనసాగితే, అతి త్వరలోనే రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఈ చిత్రం అడుగుపెట్టడం ఖాయమని అంటున్నారు. ఈ స్థాయి వసూళ్లతో 2026 సంవత్సరానికి టాలీవుడ్‌కు అదిరిపోయే ఆరంభం లభించినట్టైంది. సంక్రాంతి బరిలో విడుదలైన ఇతర చిత్రాలతో పోలిస్తే, 'మన శంకర వరప్రసాద్ గారు' స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. బలమైన కథనం, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ టైమింగ్, చిరంజీవి వింటేజ్ స్టైల్ నటన సినిమాకు ప్రధాన బలంగా మారాయి. పైగా రాబోయే వారం రోజుల పాటు పెద్దగా పోటీ లేకపోవడంతో, వసూళ్లు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోగా, నయనతార కథానాయికగా తనదైన ఆకర్షణతో కీలక పాత్ర పోషించింది. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు పెద్ద ఎత్తున రావడంతో పాటు, అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే అంశాలు సినిమాలో పుష్కలంగా ఉన్నాయి. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్‌ను సమతూకంగా మేళవించిన విధానం సినిమాకు ప్లస్ అయింది. సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా, వాణిజ్యపరంగా నిర్మాతలకు భారీ లాభాలను అందిస్తోంది. కలెక్షన్ల జోరు కొనసాగుతుండటంతో, మేకర్స్ ఇంకా బలమైన ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో సినిమా మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్‌గా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న ఈ ప్రభంజనం, ఈ ఏడాది టాలీవుడ్‌కు గోల్డెన్ స్టార్ట్‌గా మారిందని చెప్పొచ్చు.

## రికార్డు స్థాయిలో థియేటర్ విడుదలకు 'త్రిముఖ' రెడీ

ఈనెల 30వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తెలుగు సినిమా 'త్రిముఖ'. ఇది ఇప్పుడు విడుదలకు ముందే తెలుగు చిత్ర పరిశ్రమలో ఓ మైలురాయిని నమోదు చేయబోతోంది. ఈ చిత్రాన్ని కొత్త హీరోతో తీశారు. అయినా సరే అత్యధికంగా 500 థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మంచి బజ్ సొంతం చేసుకున్న 'త్రిముఖ'... ప్రేక్షకుల అంచనాలను మించేలా బాక్సాఫీస్ వద్ద ప్రభావవంతమైన విజయాన్ని నమోదు చేస్తూ.. ఒక కొత్త హీరోకు ఘనమైన ఆరంభాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. ఇందులో సన్నీ లియోన్, అషూ రెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు.






# పూజాని ఇబ్బంది పెట్టిన పాన్ ఇండియా హీరో ఎవరు?

హీరోయిన్ పూజా హెగ్డేకి అవకాశాలు దాదాపు తగ్గిపోయాయి. ఈమె నటించిన 'జన నాయగణ్' లెక్క ప్రకారం ఈ పాటికే సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి వచ్చేయాలి. కానీ సెన్సార్ సమస్యల వల్ల అది ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి. ఇలాంటి టైంలో పూజా హెగ్డే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిపోయింది. దానికి కారణం ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు. పాన్ ఇండియా హీరో తనతో అసభ్యంగా ప్రవర్తిస్తే, అతడిని లాగిపెట్టి కొట్టానని చెప్పింది. ఇంతకీ ఏంటి విషయం? తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన పూజా హెగ్డే.. ఓ స్టార్ హీరోతో తనకెదురైన ఓ చేదు అనుభవాన్ని బయటపెట్టింది. 'నా కెరీర్ మొదట్లో ఓ భారీ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ వచ్చింది. చాలా సంతోషంగా అనిపించింది. కానీ షూటింగ్ టైంలో ఓ రోజు.. ఆ హీరో, అనుమతి లేకుండా నా క్యారవాన్‌లోకి వచ్చేశాడు. అసభ్యంగానూ ప్రవర్తించాడు. చాలా ఇబ్బందిగా అనిపించింది. ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో ఆ హీరోని లాగిపెట్టి కొట్టాను. వెంటనే సదరు హీరో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తర్వాత ఆ హీరోతో నటించడానికి నేను ఇష్టపడలేదు. దీంతో నా సీన్స్ అన్నీ డూపుని పెట్టి తీశారు' అని పూజ చెప్పుకొచ్చింది. మరి పూజా హెగ్డేని ఇబ్బంది పెట్టిన ఆ పాన్ ఇండియా హీరో ఎవరా అనేది ఇక్కడ క్వశ్చన్ మార్క్. కెరీర్ ప్రారంభంలో అంటే హృతిక్ రోషన్ 'మొహంజదారో'లో ఈమె నటించింది. దక్షిణాదిలోనూ ఈ మూవీ రిలీజైంది. నాలుగేళ్ల క్రితం ప్రభాస్ 'రాధేశ్యామ్'లో నటించింది. పూజా చేసిన పాన్ ఇండియా మూవీస్ అంటే ఇవే. మరి వీరిద్దరిలో ఎవరైనా పూజతో అసభ్యంగా ప్రవర్తించారా? లేదంటే ఈమె ఏమైనా కట్టుకథ చెబుతోందా అనేది ఇక్కడ అర్థం కావట్లేదు. ఇకపోతే పూజా చేతిలో ప్రస్తుతం కాంచన 4, దుల్కర్ సల్మాన్ తెలుగు సినిమా, ఓ హిందీ మూవీ ఉన్నాయి.



## టీవీ ప్రీమియర్‌కు సిద్ధమైన బ్లాక్‌బస్టర్ 'మిరాయ్'డ ఈ నెలలోనే స్టార్ మా లో సందడి

యంగ్ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన భారీ విజువల్ ఫాంటసీ యాక్షన్ మూవీ 'మిరాయ్' విడుదలైనప్పటి నుంచి సంచలన విజయాన్ని నమోదు చేసింది. థియేటర్లలో భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించి, తేజ సజ్జా కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలిచింది. థియేట్రికల్ రన్ తర్వాత ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా 'మిరాయ్' టెలివిజన్ ప్రీమియర్ డేట్ ఫిక్స్ కావడంతో ఈ సినిమా మళ్లీ వార్తల్లో నిలిచింది. ఈ చిత్రం జనవరి 25, 2026న సాయంత్రం 5:30 గంటలకు స్టార్ మా ఛానెల్‌లో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. ఇప్పటివరకు థియేటర్, ఓటీటీలో మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, బుల్లితెరపై ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ సినిమా, కథనం నుంచి టెక్నికల్ విలువల వరకు అన్ని విభాగాల్లోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సూపర్ యోధుడి పాత్రలో తేజ సజ్జా పర్ఫార్మెన్స్, అతడి బాడీ లాంగ్వేజ్, యాక్షన్ సీక్వెన్సులు సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. అంతేకాదు, భారీ విజువల్ గ్రాండియర్, వీఎఫ్ఎక్స్ పనితనం కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. ఈ చిత్రంలో మంచు మనోజ్ కీలక పాత్రలో నటించి విలన్‌గా సాలిడ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఆయన పాత్రకు థియేటర్లలోనే కాకుండా ఓటీటీలో కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. హీరోయిన్‌గా రితికా నాయక్ నటన ఆకట్టుకోగా, కథకు తగిన భావోద్వేగాలను అందించింది. సంగీత దర్శకుడు గౌర హరి అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.మొత్తంగా చూస్తే, భారీ యాక్షన్, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో రూపొందిన 'మిరాయ్' ఇప్పుడు బుల్లితెరపై మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్ మిస్ అయిన వారు, అలాగే కుటుంబంతో కలిసి మళ్లీ చూడాలనుకునే ప్రేక్షకులకు ఇది మంచి అవకాశం అనే చెప్పాలి.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040